ప్రజాశక్తి

గురువారం 10 ఆగస్టు 2023 | 8 పేజీలు

ఎన్‌టిఆర్

కృష్ణా

ఎన్ఐసి ఏర్పాటుపై కేంద్రం నిర్లక్ష్యం

- జిల్లా అధికారి, సిబ్బంది నియామకంలో ఉదాసీనత
- ఎన్‌టిఆర్ జిల్లా ఏర్పడినప్పుడే ప్రతిపాదనలు
- అరకొర సమాచారంతో వెబ్‌సైట్

ప్రజాశక్తి - విజయవాడ ప్రతినిధి

ఎన్టీఆర్ జిల్లాలో ఇ గవర్నెన్స్‌కు విలువైన సేవలందించే నేషనల్ ఇన్ఫర్మేటిక్స్ సెంటర్ (ఎన్ఐసి)కు అధికారిని, సిబ్బందిని నియమించడంలో కేంద్ర ప్రభుత్వం ఉదాసీనంగా వ్యవహరిస్తోంది. ఎన్‌టిఆర్ జిల్లా ఏర్పడి 16 నెలలు గడస్తున్నా ఇంత వరకు పోస్టులు మంజూరు చేయడం కానీ, వాటి నియామకాల గురించి ప్రస్తావనగానీ చేయడంలేదు. 2022 ఏప్రిల్ 4న ఎన్టీఆర్ జిల్లా ఏర్పడిన విషయం తెలిసిందే. జిల్లా పేరుతో వెబ్‌సైట్ రూపొందించి జిల్లాకు సంబంధించిన సమగ్ర సమాచారాన్ని ఎప్పటికప్పుడు అప్‌డేట్ చేస్తూ ప్రభుత్వ పథకాల అమలు, పాలనలో పారదర్శకతకు ప్రతి జిల్లాలోనూ ఎన్ఐసిని ఏర్పాటు చేయాల్సి ఉంది. దానికి ఒక అధికారిని, ఇద్దరు ముగ్గురితో ఇతర సిబ్బందిని ప్రత్యేకంగా నియమించాల్సి ఉంది. ఇది కేంద్ర ప్రభుత్వ బాధ్యత. అయితే ఎన్టీఆర్ జిల్లాలో ఇప్పటి వరకు అటువంటి చర్యలేమీ చేపట్ట లేదు. కేంద్ర ప్రభుత్వ అధీనంలో ఈ నేషనల్ ఇన్ఫర్మేటిక్స్ సెంటర్లు పనిచేస్తాయి. వెబ్‌సైట్లతోపాటు సమాచారాన్ని ఎన్ఐసినే మేనేజ్ చేస్తుంటుంది. సర్వర్ల పర్యవేక్షణ కూడా ఎన్ఐసి ఆధ్వర్యంలోనే జరుగుతుంటుంది. ఎప్పటికప్పుడు వెబ్‌సైట్లో సమాచానాన్ని అప్‌లోడ్ చేస్తుండాలి. జిల్లా ఏర్పడిన తొలి నాళ్లల్లోనే కేంద్రానికి ప్రతిపాదనలు పంపారు. ఇందుకు అవసరమైన భవన సముదాయాన్ని కూడా కలెక్టర్ కార్యాలయ ప్రాంగణంలోనే ప్రత్యేకంగా నిర్మించారు. కంప్యూటర్లు, సర్వర్లు ఏర్పాటుకు సదుపాయాలు కూడా అందుబాటులోకి తెచ్చారు. కానీ ఇంత వరకు కేంద్రం నుంచి ఎలాంటి స్పందనా రాలేదు. దీంతో ఎన్టీఆర్ జిల్లా పేరుతో వెబ్‌సైట్ రూపొందించినా పూర్తి స్థాయిలో సమాచారాన్ని పొందుపర్చలేకపోతున్నామని అధికారులు చెబుతున్నారు. ఇలాంటి సమస్యలే నూతనంగా ఏర్పడిన 13 జిల్లాల్లోనూ ఉన్నట్లు తెలిసింది. రాష్ట్ర ప్రభుత్వం కూడా దీనిని సీరియస్‌గా తీసుకోవడం లేదని అధికారులు పెదవి విరుస్తున్నారు. ఈ నేపథ్యంలో ప్రైవేటు సిబ్బందిని ఏర్పాటు చేసుకొని, పూర్తి స్థాయి సమాచారాన్ని వెబ్‌సైట్లో అప్‌లోడ్ చేసేందుకు అధికారులు ప్రయత్నిస్తున్నట్లు తెలిసింది.

చిరంజీవి అభిమానులను, నాయకులను అరెస్టు చేస్తున్న పోలీసులు

చిరంజీవి అభిమానుల నిరసన

వార్త మెయిన్‌లో

- కొడాలి క్షమాపణ చెప్పాలని డిమాండ్
- అభిమానులు, పోలీసుల మధ్య తోపులాటతో గుడివాడలో ఉద్రిక్తత

అమరావతిలో కాదు...డిస్నీలాండ్లో ఇళ్ల స్థలాలివ్వాలి

సిపిఎం రాష్ట్ర నేత సిహెచ్.బాబూరావు

ప్రజాశక్తి - అజిత్‌సింగ్‌నగర్ : అమరావతిలో సెంటు స్థలాల స్థానంలో విజయవాడ నగరంలోని పేదలకు డిస్నీల్యాండ్ స్థలాలు కేటాయించాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు సిహెచ్.బాబూరావు డిమాండ్ చేశారు. అజిత్‌సింగ్‌నగర్‌లోని వాంబే కాలనీ సమీపంలో గల 57 ఎకరాల డిస్నీలాండ్ స్థలాన్ని బుధవారం సిపిఎం నేతలు పరిశీలించారు. ఈ సందర్భంగా బాబూరావు మాట్లాడుతూ నగరంలో విలువైన స్థలాలను బడా కంపెనీలకు కట్టబెట్టి పేదలను దూరంగా తరిమేయటం దుర్మార్గమన్నారు. జనావాసాల

డిస్నీలాండ్ స్థలాన్ని పరిశీలిస్తున్న సిపిఎం నేతలు బాబూరావు, రమణారావు, దుర్గారావు

మధ్య కబేళా ఏర్పాటుకు ప్రయత్నిస్తున్న ప్రభుత్వం....సుదూర ప్రాంతాల్లో పేదలకు ఇళ్ల స్థలాలు కేటాయింపు శోచనీయమన్నారు. సిఎం జగన్మోహనరెడ్డి రాజధాని (మిగతా 6లో)

వేటకు వెళితే...ఖర్చులు కూడా రాలేదు

- బోటు ఖర్చులు కూడా దండగే!
- లభ్యంకాని సముద్ర ఉత్పత్తులు
- ఆందోళనలో మత్స్యకారులు

ప్రజాశక్తి - కృష్ణాప్రతినిధి

పండుగప్పలు, ముక్కడు పారలు, టూనా చేపలు, చందువాలు, ఇసుక దొంతులు, పీతలు, రొయ్యలు...ఇలా విలువైన ఉత్పత్తులకు సముద్ర తీరం పెట్టింది పేరు. ఈ ఉత్పత్తుల వేటకు నిత్యం వందలాది బోట్లు సముద్రంలోకి వెళతాయి. అయితే ఈఏడాది సముద్రంలో వేటకు వెళ్లిన మత్స్యకారులకు బోట్ల ఖర్చులు కూడా తిరిగి రావడం లేదు. సముద్ర ఉత్పత్తులు దొరక్కపోవడంతో లక్షలాది రూపాయలు నష్టపోతున్నామని మత్స్యకారులు వాపోతున్నారు.

సముద్రంలో మత్స్య ఉత్పత్తుల వేట సాగించేందుకు జిల్లాలో 533 బోట్లు ఉన్నాయి. బోట్ల యజమానులతోపాటు 7,602 మత్స్యకార కుటుంబాల వారు సముద్రంలో వేటపై ఆధారపడి జీవిస్తున్నాయి. ఒక్కో బోట్లో 8 మంది వరకు మత్స్యకారులు వేటకు వెళతారు. ఒకసారి వేటకు వెళితే తిరిగి వచ్చేందుకు వీరికి ఏడు రోజులు సమయం పడుతుంది. బోటుకు రూ.1.80 లక్షల వరకు డీజిల్ ఖర్చవుతుంది. దీంతోపాటు ఐసు రూ.6 వేలు, వేటకు వెళ్లిన సభ్యులకు బత్తెం కింద మరో రూ.14 వేలు ఖర్చవుతుంది. మొత్తంగా రూ.2 లక్షల వరకూ ఖర్చవుతుంది. ఒక్కోసారి వేటకు వెళ్లి వచ్చే క్రమంలో 1.5 టన్నుల చేపలు, టన్ను రొయ్యలు, మరో 500 కిలోల వరకు పీతలను బోట్లో వెంట తీసుకొస్తారు. సగటున వీటి విలువ రూ.3 లక్షలు ఉంటుంది. అయితే ఈఏడాది వేట నిషేధం తొలగిన తర్వాత మొదటిసారిగా వేటకు వెళ్లిన మత్స్యకారులకు దొరకాల్సిన సముద్ర ఉత్పత్తుల్లో సగం కూడా దొరకలేదు. చేపలు 800 కిలోలు, రొయ్యలు 500 కిలోలు, పీతలు ఇతర ఉత్పత్తులకు సంబంధించి మరో 200 కిలోలు మాత్రమే లభించాయి. వేటకు రూ.2 లక్షలు ఖర్చయితే చేతికి వచ్చింది మాత్రం రూ.1 నుండి రూ.1.20 లక్షలే. దీంతో చాలా బోట్లను మచిలీపట్నం గిలకలదిండిలో తీరం వద్దే లంగరు వేసి ఉంచారు.

ప్రతికూల వాతావరణం

ఏటా ఏప్రిల్ 14 నుంచి జూలై 14వ తేదీ అర్ధరాత్రి వరకు 61 రోజులపాటు చేపల పునరుత్పత్తి కోసం కేంద్ర ప్రభుత్వం సముద్రంలో చేపల వేటను నిషేధిస్తోంది. ఈ ఏడాది జూలై 14 తర్వాత వేటకు వెళ్లిన వారికి కనీసం బోటు ఖర్చులు కూడా రాలేదు. ఉప్పునీటిలోకి వాగులు, డ్రెయిన్లు, నదుల ద్వారా ప్రవహించే తీపి నీరు కలిసే క్రమంలో సముద్ర చేపలు, రొయ్యలు, మత్స్యకారుల వేటకు అందుబాటులోకి వస్తాయి. ఈ ఏడాది జూలై నెలాఖరు (మిగతా 6లో)

బోటును వేటకు పంపితే నష్టాలొస్తున్నాయి

బోటు యజమాని బడుగు రంగారావు , గిలకలదిండి, మచిలీపట్నం మండలం

వేటకు వాతావరణం అనుకూలించలేదు. ఇప్పుడే తీపి నీరు సముద్రంలో కలుస్తోంది. చేపలు, రొయ్యలు, పీతలు ఉప్పు నీటిలో నుంచి బయటకు వస్తాయి. ఇప్పుటి వరకు నష్టాలు వచ్చాయి. నాకు రెండు బోట్లున్నాయి. నిషేధం తర్వాత తొలిసారిగా సముద్రంలో వేటకు పంపితే ఖర్చులు రాలేదు. బోటుకు రూ.50 వేల చొప్పున లక్ష నష్టం వచ్చింది. 80 బోట్లలో ఎక్కువ బోట్లను వేటకు పంపకుండా గిలకలదిండి హార్బర్‌లో నిలిపి ఉన్నాయి.

నేడు "మణిపూర్లో ఏం జరుగుతోంది"పై సదస్సు

ప్రజాశక్తి - విజయవాడ : విజయవాడ సమాలోచన ఆధ్వర్యంలో గురువారం సాయంత్రం 6 గంటలకు "మణిపూర్లో ఏం జరుగుతోంది - కారణాలు - వాస్తవాలు" అన్న అంశంపై సదస్సు జరుగుతుందని సమాలోచన ఆ ఆర్డినేటర్ జి.విజయ్ ప్రకాష్ ఒక ప్రకటనలో తెలిపారు. గవర్నరుపేట రాఘవయ్య పార్క్ సమీపంలోని ఎంబి విజ్ఞాన కేంద్రం మూడో అంతస్తులో జరిగే ఈ సదస్సులో ప్రధాన వక్తగా పిడిఎఫ్ ఎంఎల్‌సి కె.ఎస్.లక్ష్మణరావు పాల్గొంటారని తెలిపారు. నగరంలోని అభ్యుదయ, ప్రజాస్వామిక, మానవతావాదులంతా పెద్దసంఖ్యలో పాల్గొని సదస్సును విజయవంతం చేయాలని ఆయన కోరారు.

కృష్ణా జెసి అపరాజిత సింగ్ ఆదర్శ వివాహం

వార్త మెయిన్‌లో

స్వాతి బలరాంను సత్కరిస్తున్న కలెక్టర్ ఎస్.డిల్లీరావు

సంక్షేమ వసతి గృహాల అభివృద్ధికి చర్యలు

- కలెక్టర్ డిల్లీరావు
- స్వాతి బలరాం సహకారం స్ఫూర్తిదాయకం

ప్రజాశక్తి - భవానీపురం : జిల్లాలో సంక్షేమ వసతి గృహాలను పూర్తి స్థాయిలో అభివృద్ధి చేస్తున్నామని, దాతల సహకారంతో మరిన్ని మౌలిక వసతుల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నామని ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు అన్నారు. విజయవాడ భవానీపురంలోని సాంఘీక సంక్షేమ బాలికల వసతి గృహంలో వేమూరి బలరాం (స్వాతి బలరాం) ఆర్థిక సాయంతో పూర్తి చేసిన అభివృద్ధి పనులను బుధవారం కలెక్టర్ పరిశీలించారు. దాతలను సత్కారించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 66 ప్రభుత్వ సంక్షేమ వసతి గృహాలు ఉన్నాయన్నారు. వీటిలో 38 సాంఘీక సంక్షేమ వసతి గృహాలు, ఒక గిరిజన సంక్షేమ వసతి గృహం, 27 వెనుకబడిన తరగతుల సంక్షేమ వసతి గృహాలు ఉన్నాయని తెలిపారు. ప్రభుత్వం నాడు నేడు కింద పాఠశాలలను అభివృద్ధి చేయడంతోపాటు సంక్షేమ వసతి గృహాల్లో అవసరమైన మరమ్మతులకు చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. ఈ నేపథ్యంలో పురాతన భవానీపురం సాంఘీక సంక్షేమ వసతి గృహం మరమ్మతులను రూ.2.50 లక్షలతో పూర్తి చేసినట్లు చెప్పారు. దీనిలో వేమూరి బలరాం రూ.1 లక్ష వరకూ సాయం అందించారని తెలిపారు. మరమ్మతులకు ముందు ఈ వసతి గృహంలో 25 మంది విద్యార్థులు ఉండేవారని, (మిగతా 6లో)

బిందెలతో ధర్నా చేస్తున్న స్థానికులు, బోయిసత్యబాబు

ఖాళీ బిందెలతో మహిళల నిరసన

ప్రజాశక్తి - వన్‌టౌన్ : కూతవేటు దూరంలో కృష్ణా నది పక్కనే వున్నా గత పది రోజులుగా పశ్చిమ నియోజకవర్గంలోని 50వ డివిజన్‌లోని కొండ ప్రాంతంతో పాటు పలు వీధుల్లో మంచినీరు సక్రమంగా సరఫరా గాక ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని, విఎంసి అధికారులు వెంటనే మంచినీటి సమస్యను పరిష్కరించాలని సిపిఎం ఫ్లోర్‌లీడర్, 50వ డివిజన్ కార్పొరేటర్ బోయి సత్యబాబు డిమాండ్ చేశారు. పది రోజులుపైగా 50వ డివిజన్ పరిధిలోని మహంతిపురం, మేకలవారి వీధి, అలేటివారి వీధి, కొండ ప్రాంతాలలో మంచినీరు సరఫరా సరిగా జరక్క పోవటంతో ప్రజా సంఘాల ఆధ్వర్యంలో స్థానిక మహిళలు సిఎస్ఐ చర్చి వద్ద ఖాళీ బిందెలతో వినూత్న నిరసనకు దిగారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా స్థానిక కార్పొరేటర్ బోయి సత్యబాబు, మహిళా సంఘం (ఐద్వా) పశ్చిమ సిటీ కార్యదర్శి గాదె ఆదిలక్ష్మి పాల్గొని మాట్లాడుతూ 50వ డివిజన్ అంతా కొండ ప్రాంతంలో నివసించే వారు ఎక్కువ అని, గత పది రోజులకు పైగా మహంతిపురం తదితర ప్రాంతాలల్లో విఎంసి అధికారులు మంచినీటిని 20 నిమిషాలు కూడా పంపిణీ చేయకపోవటంతో తాగటానికి మంచినీరు కూడా లేకుండా పోయిందని తెలిపారు. ఇప్పటికైనా మంచినీటి సమస్యను సంబంధిత విఎంసి కమిషనర్ పుండ్కర్, మేయర్ రాయన భాగ్యలక్ష్మి చొరవ చూపి నీటి ఇబ్బందులను తొలగించాలని లేని పక్షంలో విఎంసి కార్యాలయం వద్ద పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమం చేపడతామని సత్యబాబు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఐద్వా నాయకురాలు స్వప్న, బంగారమ్మ, మార్తమ్మ, ఇందిర, జోనేష్ తదితరులు పాల్గొన్నారు.

కొనసాగిన రాజన్న ఉచిత భోజనం

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : దివంగత మహానేత డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి ఆశయాల స్ఫూర్తితో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వవిప్, జగ్గయ్యపేట నియోజకవర్గ శాసనసభ్యులు సామినేని ఉదయభాను నియోజకవర్గ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నిరంతరం జరిగేలా ఏర్పాటు చేసిన రాజన్న ఉచిత భోజన కార్యక్రమం బుధవారం 7వ రోజు ప్రభుత్వవిప్ సామినేని ఉదయభాను సోదరులు ప్రముఖ పారిశ్రామికవేత్త సామినేని రవిచంద్ కుమార్తె తోట ప్రత్యూష జన్మదినం సందర్భంగా రాజన్న ఉచిత భోజనంలో అన్నప్రసాదాన్ని ఏర్పాటు చేశారు. నియోజకవర్గం నుండి పలు పనుల నిమిత్తం పట్టణానికి వచ్చిన వారు 750 మంది రాజన్న ఉచిత భోజనం చేశారు.

అంతర్జాతీయ ఆదివాసీ దినోత్సవ వేడుకలు

ఆదివాసి దినోత్సవ వేడుక దృశ్యం

ప్రజాశక్తి - జగ్గయ్యపేట: విశాఖపట్నం స్టీల్ ప్లాంట్ జగ్గయ్యపేట లైమ్ స్టోన్ మైన్స్‌లో ఎస్‌సి, ఎస్‌టి ఎంప్లాయీస్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్వర్యంలో బుధవారం ఘనంగా అంతర్జాతీయ ఆదివాసి దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ వేడుకలను ఎస్సీ, ఎస్టి అసోసియేషన్ కార్యాలయంలో ప్రెసిడెంట్ వి.రామచంద్ర నాయక్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన యూనిట్ ఇంఛార్జి బియువి ఎన్.రాజు మాట్లాడుతూ ఆదివాసులు మౌలిక వసతులు, అభివద్ధి పరంగా చాలా వెనుకబడ్డారన్నారు. ప్రభుత్వాలు తగిన చొరవ చూపి వారి రక్షణ కొరకు చట్టాలను కఠినతరం చేసి ఆదివాసుల సంరక్షణకు చర్యలను చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమానికి కమిటీ సభ్యులు పి.సర్వేశ్వరరావు, ఎస్ బలరాం, డాక్టర్ కుసుమ, కె.కె.ధవు, రవితేజ పాల్గొన్నారు..

కరపత్రాలు పంపిణీ

ప్రజాశక్తి - వత్సవాయి : కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం రాజకీయ ప్రయోజనాల కోసం చేస్తున్న మణిపూర్ మారణహోమాన్ని ఆపాలని, దోషులను కఠినంగా శిక్షించాలని గ్రామ శాఖ కార్యదర్శి రాయల సుదర్శనం డిమాండ్ చేశారు. బుధవారం వత్సవాయి మండలంలోని కన్నెవీడు గ్రామంలో గ్రామపంచాయతీ సెంటర్లో కరపత్రాలు పంపిణీ చేసి నిరసన కార్యక్రమాలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిజెపి అరాచకపు గుండాల నుండి దేశాన్ని కాపాడుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.

కలెక్టర్‌ను నిలదీసిన గ్రామస్తులు

ప్రజాశక్తి ఇబ్రహీంపట్నం : ఇళ్ళపట్టాల అభివృద్ధిపై వినతి పత్రాలతో విసిగిపోయి నిరసన తెలియజేశాం అని ఇబ్రహీం పట్నం ఎంపీపీ పాలడుగు జ్యోత్స్న దుర్గ ప్రసాద్ తెలిపారు. అధికార పక్షమైన ప్రతిపక్షమైన ప్రజల పక్షమే అంటు ఎంపీపీ దంపతులు నినదించారు. ఇబ్రహీంపట్నం మండలం గుంటుపల్లి గ్రామ జిల్లా పరిషత్ పాఠశాలకు ఆజాదికామత మహెూత్సవంలో భాగంగా నా భూమి నా దేశం కార్యక్రమానికి వచ్చిన ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డిల్లీ రావును ఇళ్ల పట్టాల అభివద్ధిపై నిలదీశారు. ఈలప్రోలు గ్రామం నందు ఉన్న జగనన్న పేదలందరికీ ఇళ్ల పథకం ద్వారా ప్రజలకు అందజేసిన స్థలాన్ని అభివద్ధి చేయకుండా నిలిపివేశారని. దీని ద్వారా ఇబ్రహింపట్నం మండల పరిధిలో ఉన్న గుంటుపల్లి, తుమ్మల

కలెక్టర్‌తో మాట్లాడుతున్న ఎంపిపి, తదితరులు

పాలెం, జూపూడి గ్రామ ప్రజలు ఇల్లు నిర్మించు కోవడానికి ఇబ్బంది పడుతున్నారని. గతంలో అనేకమార్లు స్పందన కార్యక్రమంలో స్వయంగా కలెక్టర్ కు తెలియజేశామని ఓపిక నశించి జిల్లా కలెక్టర్ పాదాల వద్ద ఇళ్ల పట్టాలు పెట్టి నిరసన చేపట్టినట్లు తెలిపారు.

పిటిషన్ కొట్టివేత

ప్రజాశక్తి- నందిగామ : నందిగామ గాంధీ సెంటర్ విగ్రహాల తొలగింపుపై టిడిపి టౌన్ అధ్యక్షుడు వేసిన పిటిషన్‌ను హైకోర్టు కొట్టివేసినట్లు వైసిపి ప్రచార కమిటీ నాయకులు విజయవాడ దుర్గ కమిటీ డైరెక్టర్ అనుమోలు పార్థసారథి బుధవారం తెలిపారు. నందిగామ గాంధీ సెంటర్లో గతంలో విగ్రహాలను ఒకే వరుసలో ఏర్పాటు చేసేలా మున్సిపల్ అధికారులు చర్యలు చేపట్టిన సమయంలో టిడిపి నాయకులు హైకోర్టును ఆశ్రయించి స్టే తీసుకువచ్చారని తెలిపారు. 17 నెలలు విచారణ అనంతరం కేసును హైకోర్టు కొట్టేసిందని తెలిపారు. గాంధీ సెంటర్‌లో ప్రస్తుతం ఉన్న రాజశేఖరరెడ్డి విగ్రహాన్ని తొలగించేలా ఆదేశాలు ఇవ్వాలన్న పిటిషనర్ తరపు న్యాయవాది కోరగా, దీనిపై హైకోర్టు న్యాయమూర్తి రాజశేఖర్ రెడ్డి విగ్రహం రెవెన్యూ పరిధిలోని ఉండటంతో తొలిగించేలా ఆదేశాలు ఇవ్వలేమన్న హైకోర్టు న్యాయమూర్తి తెలిపారని వివరించారు. దీంతో ఇరు వర్గాల వాదనలు విన్న హైకోర్టు ధర్మాసనం విగ్రహాల ఏర్పాటుపై టీడీపీ టౌన్ పార్టీ అధ్యక్షుడు వేసిన కేసు కోట్టివేస్తూ హైకోర్టు ఆదేశాలు ఇచ్చిందని పేర్కొన్నారు.

సాగుపత్రాలివ్వాలి

ప్రజాశక్తి - వీరులపాడు : మండలంలోని వివిధ గ్రామాల్లో ప్రభుత్వ భూముల్లో సాగు చేసుకుంటున్న దళితులకు సాగు పత్రాలివ్వాలని వ్యవసాయ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో భూ సదస్సు ఏర్పాటు చేశారు. ఈ సదస్సులో జుజ్జూరు అల్లూరు జయంతి చెన్నారావుపాలెం జమ్మవరం వివిధ గ్రామాలకు చెందిన దళితులు పెద్ద ఎత్తున పాల్గొని గుర్తించి పత్రాలు ఇవ్వాలని తహశీల్దార్ ఆశా నాయక్ వినతిపత్రం అందజేశారు. వాగు, చెరువు, కాలువ పోరంబోకు ప్రభుత్వ భూములను దళితులు 100 సంవత్సరాల నుండి సాగు చేసుకుంటుండగా వారిని సాగుదారులుగా గుర్తించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కోట కళ్యాణ్ కౌలు రైతు మండల కార్యదర్శి చాట్ల రవి సుందర్‌రావు కారం రాయప్ప తదితరులు పాల్గొన్నారు.

అప్రకటిత విద్యుత్ కోతలు

ప్రజాశక్తి కంచికచర్ల : ఎమర్జెన్సీ లోడ్ రిలీఫ్ పేరుతో రెండు రోజులుగా రాత్రి సమయంలో గంటల తరబడి విద్యుత్ కోత విధిస్తుండటంతో ప్రజలు ఉక్కిరిబిక్కిరవుతున్నారు. మంగళవారం నందిగామ, కంచికచర్ల, వీరులపాడు, చందర్లపాడు మండలాల్లో 100 గ్రామాల్లో రాత్రి 7 గంటల నుండి అర్ధరాత్రి 11.30 గంటల వరకు సుమారు 5 గంటపాటు విద్యుత్ కోత విధించడంతో గాడాంధకారం నెలకొంది. బుధవారం రాత్రి 7 గంటలకే విద్యుత్ కోత విధించారు. విద్యుత్ శాఖ అధికారులకు వినియోగదారులు ఫోన్ చేయగా స్థానికంగా ఏమి కోతివిధించలేదని, ఎమర్జెన్సీ లోడ్ రిలీఫ్ పేరుతో పైనే నిలిపివేశారని సమాధానం చెప్పారు. గంటల తరబడి విద్యుత్ కోత విధించడంతో ఇళ్ళల్లో పనులు కాక మహిళలు ఇబ్బందులు పడ్డారు. దోమల స్వైర విహారానికి ప్రజలు ఆరుబయట నిలబడలేని పరిస్థితి ఏర్పడింది. విద్యుత్ కోత వల్ల ఇళ్ళల్లో గాలి ఆడక, దోమల కాటుకు పిల్లలు, వద్ధులు ఇబ్బందులు పడ్డారు.

సమస్యలపై నిలదీత

ప్రజాశక్తి - తిరువూరు : ఎంపిపి గద్దల భారతి అధ్యక్షతన బుధవారం జరిగిన తిరువూరు మండల ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశంలో చుక్క మంచినీరు కూడా రాని జలజీవన పథకంపై, సమావేశాలకు హాజరుకాని విద్యుత్ రూరల్ ఎఇపై జడ్పిటిసితో పాటు పలువురు ప్రజా ప్రతినిధులు అధికారులను నిలదీశారు. మండలంలో తాగునీటి సరఫరా వివరాలను అర్‌డబ్ల్యూఎస్ ఇన్‌ఛార్జ్ డిఇఇ స్వామినాయక్ చెబుతుండగా జలజీవన పథకం ద్వారా పైపులైన్లు వేసి ఇంటింటికి బిగించిన కుళాయిల నుండి చుక్కనీరు కూడా రావట్లేదని, ప్రజాప్రతినిధులమైన మమ్మల్ని నిలదీస్తున్నారని జెడ్పిటిసి రామచంద్రారెడ్డితో పాటు సొసైటీల అధ్యక్షులు తాళ్లూరు నవీన్, ముక్కామల సీతారామయ్య, బండి రవికుమార్ తదితర ప్రజాప్రతినిధులు ఆవేదన వ్యక్తం చేశారు. సంబంధిత కాంట్రాక్టర్‌తో మాట్లాడి పైప్‌లైన్లు సరిచేసి మంచినీటి సరఫరాకు అంతరాయం తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని వారు డిఇని కోరారు. విద్యుత్ రూరల్ ఎఇ సమావేశానికి ఎందుకు రాలేదని జడ్పిటిసి అధికారులను ప్రశ్నించారు. అయన ఇంతవరకు ఒక్క సమావేశానికి కూడా హాజరు కాలేదని, కార్యాలయానికి ఎప్పుడెళ్ళినా ఉండరని చెప్పారు. ఈ సమావేశంలో ఎంపీడీవో నాగేశ్వ రావు ఏఎంసి చైర్మన్ సేలం నాగ నర్సిరెడ్డి ఎంపీటీసీలు, సర్పంచులు, సొసైటీల అధ్య క్షులు, అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

రైలుకు ఏర్పాటుకు సానుకూల స్పందన

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : బుధవారం తెలంగాణ రాష్ట్రం సికింద్రాబాద్ సౌత్ సెంట్రల్ రైల్వే కార్యాలయంలో సౌత్ సెంట్రల్ రైల్వే ప్రిన్సిపల్ చీఫ్ ఆపరేషన్ మేనేజర్ బి.నాగ్య, సౌత్ సెంట్రల్ రైల్వే జనరల్ మేనేజర్ అరుణ్ కుమార్ జైన్‌లను ప్రభుత్వవిప్, శాసనసభ్యులు సామినేని ఉదయభాను కలిసి వారికి లేఖను అందజేశారు. ప్యాసింజర్ లైన్‌కు సంబంధించి డబ్లింగ్ పనులు జరుగుతున్నట్లు తెలియజేశారు. గత 30 సంవత్సరాలుగా జగ్గయ్యపేటకు రైల్వేస్టేషన్ ఉన్నప్పటికీ కేవలం గూడ్స్ ట్రాన్స్ పోర్ట్ కొరకు మాత్రమే వినియోగిస్తున్నారు. ప్యాసింజర్ రైలు ఏర్పాటు వలన జగ్గయ్యపేట ప్రాంతంతో పాటు విజయవాడ - హైదరాబాదుకు దూరం తగ్గడంతో పాటు రవాణా సదుపాయాలు మరింత మెరుగుపడతాయని వారికి తెలిపారు.

మెడికల్ సీట్లు అమ్మొద్దని నిరసన

ప్రజాశక్తి- నందిగామ : వైద్య విద్య సీట్ల భర్తీలో విద్యా వ్యాపారానికి ఎర్రతివాచీ పరిచి బలహీన వర్గాల విద్యార్థులను వైద్య విద్యకు దూరం చేయడాన్ని నిరసిస్తూ భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) నందిగామ మండల కమిటీ అధ్వర్యంలో బుధవారం నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షుడు ఎం.సోమేశ్వరరావు మాట్లాడుతూ ప్రభుత్వం వేల కోట్ల రూపాయల ప్రజాధనంతోవైద్య కళాశాలలను ప్రారంభిస్తున్నామని పెద్దఎత్తున రాజకీయ ప్రచారం చేసుకుంటున్నారని విమర్శించారు. నేడు ప్రారంభించిన ఐదు వైద్య కళాశాలల్లో సీట్లు అమ్ముకునేందుకు 107, 108 ఉత్తర్వులు తీసుకొచ్చారని విమర్శించారు. ఈ సీట్ల అమ్మకం ఐదు కళాశాలలతో ప్రారంభమై భవిష్యత్తులో అన్ని కళాశాలల్లో దీనిని అమలు చేస్తారని ఇది వైద్య విద్య పేదలకు దూరం చేయడమే అని వాపోయారు. మూడు కేటగిరిలుగా

నిరసన తెలియజేస్తున్న విద్యార్థులు

సీట్లను భర్తీ చేసి వాటిలో 50శాతం సీట్లను సెల్ఫ్‌ఫైనాన్స్, ఎన్‌ఆర్ఐ భర్తీ ద్వారా కళాశాలలను వ్యాపార కేంద్రాలుగా తయారు చేస్తున్నా రని అన్నారు. 25శాతం సీట్లను మాత్రమే రిజర్వ్ సీట్లుగా కేటాయించడం అంటే ఎస్‌సి, ఎస్‌టి, బిసి, మైనార్టీ విద్యార్థులకు ద్రోహం చేసినట్లే అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగ ఎస్.ఎఫ్.ఐ అధ్వర్యంలో ఈ నెల 31వ తేదీన జిల్లా కేంద్రాల్లో నిరశన కార్యక్రమా లకు పిలుపు నిస్తున్నట్లు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ ఐ నందిగామ డివిజన్ కార్యదర్శి జి.గోపి నాయక్, జిల్లా కమిటీ సభ్యులు ఎం.రాజు, షేక్ కాజా పాల్గొన్నారు.

'భవిష్యత్తుకు గ్యారంటీ' పథకం

ప్రజాశక్తి - రెడ్డిగూడెం : చంద్రబాబు ప్రకటించిన భవిష్యత్తుకు గ్యారంటీ కార్యక్రమంలో బాగంగా రెడ్డిగూడెం మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు ముప్పిడి నాగేశ్వరరెడ్డి ఆధ్వర్యంలో టిడిపి నాయకులు పాల్గొని కరపత్రాలు పంపిణీ చేశారు. బాబు ప్రకటించిన పథకాలను ఇంటింటికీ వివరిస్తూ మహిళల కోసం, రైతుల కోసం, విద్యార్థుల కోసం తెలుగుదేశం పార్టీ అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెడుతుందని తెదేపా నాయకులు పేర్కొన్నారు.

టిడిపి నిరసన

ప్రజాశక్తి - మైలవరం : తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, మాజీ మంత్రి దేవినేని ఉమా, తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలపై పెట్టిన అక్రమ కేసులు నిరసిస్తూ బుధవారం సాయంత్రం స్థానిక బోస్ బొమ్మ సెంటర్లో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ పెట్టిన అక్రమ కేసులను ఉపసంహరించుకోవాలని లేని పక్షంలో ఈ ప్రభుత్వానికి తగిన బుద్ధి చెబుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమం లో మండల పార్టీ అధ్యక్షులు తాత పోతురాజు, లంక నితీష్ తదితరులు పాల్గొన్నారు.

వైసిపి సీనియర్ నాయకురాలు ఖాజాబీ మృతి

ప్రజాశక్తి - నందిగామ : నందిగామ పట్టణంలోని 6 వ వార్డు వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకురాలు షేక్ ఖాజాజీ గుండెపోటుతో బుధవారం మతి చెందారు. శాసనమండలి సభ్యులు మొండితోక అరుణ్ కుమార్ , షేక్ ఖాజాజీ భౌతికకాయాన్ని సందర్శించి, పూలమాలలు వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు.

ఆజాదీ కా అమృత్ మహోత్సవం

ప్రజాశక్తి - రెడ్డిగూడెం : ఆజాదికా అమత్ మహోత్సవంలో భాగంగా నా భూమి - నా దేశం, మాతమూర్తికి వందనం కార్యక్రమాలపై రంగాపురం, నరుకుల్లపాడు, రుద్రవరం, కుదప గ్రామ పంచాయతీ పరిధిలో ఉత్సవ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమం లో నేల తల్లికి వందనం, అమత్ సరోవర్ చెరువుల వద్ద, స్కూల్స్ వద్ద, గ్రామ పంచాయతీ కార్యాలయాల వద్ద ఏర్పాటు చేసిన శిలాఫల కాలను ఆయా గ్రామ పంచాయతీ సర్పంచ్‌లచే ఆవిష్కరణ చేయించారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు పడిసాల సునీత, నూనె అప్పిరెడ్డి, బలగాని రాధమ్మ, నాయకులు పంచాయతీ కార్యదర్శులు మీరా, రంగారావు పాల్గొన్నారు.

గొర్రెలు పంపిణీ

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : నియోజకవర్గ శాసన సభ్యులు సామినేని ఉదయభాను సహాయ సహకారంతో మండల కేంద్రమైన వత్సవాయిలో మహిళా సమైక్య అధ్యక్షురాలు గంగిపోగు శిరీష ఆధ్వర్యంలో డ్వాక్రా మహిళలకు గొర్రెల యూనిట్‌ల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంపిపి కొలుసు రమాదేవి మాట్లాడుతూ సిఎం పాడి పశువులను, మేకలను, గొర్రెలను పెంపకందార్ల అభివృద్ధికి కృషి చేస్తున్నారన్నారు.

గోడ పత్రిక ఆవిష్కరణ

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం : 2023వ సంవత్సరానికి గాను నూతన సభ్యులకు జె వి వి సభ్యత్వం ఇవ్వడం కొరకు కొండపల్లి పట్టణ జన విజ్ఞాన వేదిక కమిటీ ఆధ్వర్యంలో గోడ పత్రికను ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా స్థానిక క్రాంతి హై స్కూల్లో ఏర్పాటు చేసిన సమావేశానికి జెవివి కొండపల్లి అధ్యక్షులు ఎస్ కె సర్దార్ సాహెబ్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ సామాన్య ప్రజల్లో శాస్త్ర విజ్ఞానం ప్రసారం చేయడం శాస్త్రీయ దక్పథాన్ని పెంపొందించడానికి జె వి వి కషి చేస్తుందన్నారు

ఓటర్ల జాబితా తయారీకి సహకరించాలి : కలెక్టర్

ప్రజాశక్తి కలక్టరేట్ (కృష్ణా) : జిల్లాలో స్వచ్ఛమైన ఓటర్ల జాబితా తయారీకి అందరూ సహకరించాలని జిల్లా కలెక్టర్ జిల్లా ఎన్నికల అధికారి పి. రాజాబాబు రాజకీయ పార్టీల ప్రతినిధులను కోరారు. బుధవారం జిల్లా ఎన్నికల అధికారి నగరంలోని వారి చాంబర్లో ఓటర్ల జాబితా సంక్షిప్త సవరణ కార్యక్రమం పై వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి మాట్లాడుతూ భారత ఎన్నికల సంఘం మార్గదర్శకాల ప్రకారం జిల్లాలో ఓటర్ల జాబితా సవరణ ఈనెల 21వ తేదీ వరకు జరుగుతుందన్నారు. బూతు స్థాయి అధికారులు ఇంటింటికి తిరిగి ఓటర్ల జాబితాను పరిశీలించడం జరుగుతుందన్నారు. ఆ ప్రకారం ఇప్పటివరకు ఓటర్ల జాబితాలో పోలింగ్ కేంద్రాల వారిగా కొత్తగా నమోదైన

వారు, చేర్పులు మార్పులు, తొలగింపుల జాబితా అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులకు ఇవ్వడం జరిగిందన్నారు. అనవసరమైన ఫిర్యాదులు రాకుండా ఉండాలని ఉద్దేశంతో అన్ని జాబితాలను పారదర్శకంగా అందరికీ పంపిణీ చేశామన్నారు. ఆ జాబితాలను పరిశీలించి ఏమైనా అభ్యంతరాలు ఉంటే తెలియ జేయాలని కోరారు. ఇంకా ఏమైనా ఓటర్ల జాబితా సవరణ కార్యక్రమం పై వారి అభిప్రాయాలు, సలహాలు, సూచనలు కూడా తెలియజేయాలన్నారు.నూటికి నూరు శాతం స్వచ్ఛమైన ఓటర్ల జాబితా తయారు చేయాలన్నదే ఎన్నికల సంఘం ప్రధాన ఉద్దేశం అన్నారు. ఈ సందర్భంగా రాజకీయ పార్టీల ప్రతినిధులు మాట్లాడుతూ బిఎల్వోలు పరిశీలనకు వస్తున్నారు గాని ఓటర్లు ఉన్న సమయంలో రావడం లేదన్నారు. ముఖ్యంగా కూలీలు తదితరులు ఉదయమే పనులకు వెళ్లి సాయంత్రం గాని రావడంలేదని అటువంటి వారికి సాయంత్రం పరిశీలన జరపాలని కోరారు. దీంతో జిల్లా కలెక్టర్ వెంటనే స్పందిస్తూ ఓటర్లు ఇంటి వద్ద ఉండే సమయంలో గమనించుకొని అప్పుడే జాబితా పరిశీలన చేయడం జరుగుతుందని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో డిఆర్ఓ ఎం .వెంకటేశ్వర్లు, వైసిపి,టిడిపి, కాంగ్రెస్, సిపిఎం, బీఎస్పీ ,జనసేన పార్టీల ప్రతినిధులు దాదా షేక్ సిలార్, దాదా, బి ఎం వి దాసు, దిలీప్ కుమార్, కె చంద్రశేఖర్, కొడాలి శర్మ, ఎస్ బాలాజీ, వి చౌదరి, అధికారులు శీను నాయక్ పాల్గొన్నారు.

నులి పురుగుల నిర్మూలనపై ర్యాలీ

ప్రజాశక్తి- ఉయ్యూరు : నులి పురుగులు నిర్మూలన ద్వారా పిల్లలు ఆరోగ్యవంతులుగా ఎదుగుతారని ఉయ్యూరు అర్బన్ హెల్త్ సెంటర్ అధికారి ఎన్. తేజస్విని అన్నారు. నులిపురుగుల నిర్మూలన దినోత్సవం పురస్కరించుకుని బుధవారం స్థానిక జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు నులిపురుగుల వల్ల అనారోగ్యం, నిర్మూలనకు తీసుకోవలసిన మందులపై అవగాహన కల్పించి ర్యాలీ నిర్వహించారు. ప్రధానోపాధ్యాయుడు పి.శ్రీనివాసరావు, శ్రీరమణ, హెల్త్ సూపర్వైజర్ కొలుసు శ్రీనివాసరావు పాల్గొన్నారు.

'భవిష్యత్తు గ్యారంటీ' కరపత్రాల పంపిణీ

ప్రజాశక్తి కోడూరు : నారా చంద్రబాబునాయుడు మరలా ముఖ్యమంత్రి అయితేనే రాష్ట్రానికి భవిష్యత్తు ఉంటుందని జిల్లా మహిళా అధ్యక్షురాలు తలశీల స్వర్ణలత, నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు బండే కనకదుర్గ అన్నారు. తెలుగుదేశం పార్టీ ప్రతిష్టత్మం చేపట్టిన మహాశక్తి కార్యక్రమాని బుధవారం కోడూరు మండల పరిధిలోని మాచవరం గ్రామంలో నిర్వహించారు. ఈ సందర్భంగా తెలుగు మహిళా నేతలు ఇంటింటికి తిరుగుతూ భవిష్యత్తు గ్యారంటీ కరపత్రలను ప్రజలకు అందించి చంద్రబాబు నాయుడు ప్రకటించిన మినీ మేనిఫెస్టోను గ్రామస్తులకు వివరించారు. ఈ మేనిఫెస్టో ద్వారా ప్రతి ఒక్క కుటుంబానికి రూ.1,22,000 లబ్ది చేకూరుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి సభ్యులు, కొల్లూరి వెంకటేశ్వరరావు, బండే శ్రీనివాసరావు, టిడిపి రాష్ట్ర అంగన్వాడీ కమిటీ కార్యదర్శి సుంకర లక్ష్మి, పవిడి పాముల స్వప్న, బావిశెట్టి కనకదుర్గ, విశ్వనాథపల్లి పాప, కనగాల రాధా,యాసం లంకమ్మ పాల్గొన్నారు.

కాల్వలకు తక్షణమే సాగునీరు విడుదల చేయాలి

ప్రజాశక్తి-ఉంగుటూరు (గన్నవరం) : ఉంగుటూరు మండలంలోని పలు గ్రామాల్లో వరి పొలాలకు సాగునీరందక నిట్టనిలువునా ఎండిపోతున్నాయని, ప్రభుత్వం కాలువలకు సాగు విడుదల చేసి వారిని కాపాడాలని కౌలురైతు సంఘం జిల్లా కోశాధికారి టి.వి. లక్ష్మణ స్వామి, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు అజ్జీర వెంకటేశ్వరరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం మండలంలోని ఉంగుటూరులో ఎండిపోయిన వరి పొలాలను క్షేత్రస్థాయిలో కౌలు రైతు, వ్యవసాయ కార్మిక సంఘ నాయకులు పరిశీలించారు. ఈ సందర్భంగా స్థానిక విలేకరులతో వారు మాట్లాడుతూ నిన్నమొన్నటి వరకు అతివృష్టితో వరి పొలాలు నీట మునగగా, నేడు అనావృష్టితో ఎండిపోతుందన్నట్లు తెలిపారు. ప్రభుత్వం సకాలంలో చేయాల్సిన పనులు చేయకపోవడం వల్ల రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు తెలిపారు. కాలువలు పూడిపోయాయని, 1600 క్యూసెక్ల నీటి సామర్థ్యం గల ఏలూరు కాలువలో కనీసం 700 క్యూసెక్కుల నీరు కూడా రాకపోవడంతో వరి పైరు పొలాలకు సాగునీరు సక్రంగా అందక రైతాంగం తీవ్ర ఇబ్బందులు పడుతుందన్నారు. పాలకులు కాలువకు

నెర్రలు కొట్టిన వరి పొలాలను చూపిస్తున్న నాయకులు

మరమ్మత్తులు చేయక పోవడం వల్లే పంట పొలాలకు సక్రమంగా సాగునీరు అందక రైతులు నానా అవస్థలు పడుతున్నారు ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి పంటపొలాలకు నీరు అందించాలని, సన్న, చిన్నకారు, కౌలు రైతులు కోరుకుంటున్నారు. ఈకార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు అజ్జీర వెంకటేశ్వరావు, సిఐటియు మండల ప్రధాన కార్యదర్శి కడవకొల్లు రామరాజు, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు పిల్లి రాజారావు, కౌలు రైతులు టి. నరసింహులు.కె. మధ్యూస్, సుబ్బారావు, పురుషోత్తం, కాటూరి బాబురావు, రంగారావు పాల్గొన్నారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు : ఎంఎల్ఎ

సంక్షేమ పథకాలు వివరిస్తున్న ఎంఎల్ఎ రమేష్బాబు

ప్రజాశక్తి-చల్లపల్లి : అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందిస్తున్నట్లు అవనిగడ్డ ఎమ్మెల్యే సింహాద్రి రమేష్ బాబు అన్నారు. బుధవారం చల్లపల్లి మండలం లక్ష్మీపురం శివారు శివరామ దుర్గాపురంలో ఎమ్మెల్యే ఆధ్వర్యంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం జరిగింది. ఎమ్మెల్యే రమేష్ బాబు, ఆయన తనయుడు సింహాద్రి వికాస్ బాబు ఇంటింటికి వెళ్లి సంక్షేమ పథకాలు వివరించారు. రహదారులు పూర్తి స్థాయిలో అభివద్ధికి కషి చేస్తున్నట్లు తెలిపారు. గ్రామాల్లో మౌళిక సౌకర్యాలు కల్పించేందుకు ప్రణాళికతో కషి చేస్తున్నట్లు తెలిపారు. ఈకార్యక్రంలో సర్పంచ్ కొల్లూరు కోటేశ్వరరావు, ఎంపీటీసీ సభ్యులు ద్వారకనాథ్, మహిళా నాయకురాలు ముందలపాటి లక్ష్మి, పిఎసిఎస్ చైర్పర్సన్ నాని పాల్గొన్నారు

విద్యతో ఆదివాసీలు హక్కులు కాపాడుకోవాలి

• డిఆర్ఓ ఎం. వెంకటేశ్వర్లు

ప్రజాశక్తి-కలక్టరేట్ (కృష్ణా) : ఆదివాసీలు నేటికీ అనేకరంగాల్లో వెనకబాటులోనే ఉన్నారని, విద్య ద్వారానే నాగరిక సమాజంలో కలిసి తమ హక్కులను ఉనికిని కాపాడుకోగలుగుతారని కృష్ణాజిల్లా రెవిన్యూ అధికారి ఎం. వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. బుధవారం జిల్లా పరిషత్ సమావేశపు జిల్లా గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ప్రపంచ ఆదివాసీ దినోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా రెవెన్యూ అధికారి ఎం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ గిరిజనులు తమ హక్కులపై పూర్తి స్థాయిలో అవగాహన పెంచుకోవాలని సూచించారు. మన ప్రాచీన సంస్కృతీ, సంప్రదాయాల పరిరక్షణలో ఆదివాసీల పాత్ర, కృషి ఫలితం ఎంతో ఉందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం గిరిజన సంక్షేమ శాఖ ద్వారా అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి. ఆదివాసీల ఆర్థికాభివృద్ధికి పెద్దపీట వేసిందన్నారు. కృష్ణాజిల్లా గిరిజన సంక్షేమ శాఖ, గిరిజన ఆర్థిక సంస్థ (ఎస్.టి.కార్పొరేషన్) ద్వారా 2022-23 సంవత్స రంలో గిరిజనాభివృద్ధికి చేపట్టిన కార్యక్రమాల ప్రగతి నివేదికను వివరించారు. జిల్లా గిరిజన సంక్షేమ సాధికారత అధికారి ఫణి దూర్జటి మాట్లాడుతూ, జిల్లాలో ప్రధానంగా ఉన్నటువంటి ఎరుకుల, లంబాడీ, యానాది వర్గాల వారి అభివృద్ధి కోసం అనేక రకాల సంక్షేమ పథకాల ద్వారా లబ్ది చేకూర్చడం జరిగిందన్నారు. తొలుత భారతరత్న డా. బి. ఆర్. అంబేద్కర్, అల్లూరి సీతారామరాజు, ఏకలవ్యుడు, చెంచులక్ష్మి, సంత్ సేవాలాల్ మహారాజ్, వెన్నెలకంటి రాఘవయ్య తదితర మహనీయుల చిత్ర పటాలకు పూలమాలలు సమర్పించి నివాళులర్పించారు. మైలవరం

మాట్లాడుతున్న డిఆర్ఓ ఎం. వెంకటేశ్వర్లు

గురుకుల పాఠశాల బాలికలు బంజారా నత్యంతో, ఉయ్యూరు గురుకుల పాఠశాల విద్యార్థులు చేసిన నత్య ప్రదర్శన పలువురిని ఆకట్టుకుంది. ఉయ్యూరు గిరిజన గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ కె. కృష్ణమోహన్, 22 వ డివిజన్ కార్పొరేటర్ రాష్ట్ర యానాది సంఘం నాయకులు ఏకసిరి వెంకటేశ్వరరావు, మడివర్ల సర్పంచ్ శాంతమ్మ, భూక్య దేవి, నక్కా వినయబాబు, జక్కుల ఆనందబాబు, మౌలాలి తదితరులు పాల్గొన్నారు.

'స్పందన'లో ఫిర్యాదుపై విచారణ

ప్రజాశక్తి - మొవ్వ : స్పందనలో జిల్లా పంచాయతీ అధికారికి ఫిర్యాదు చేసిన అర్జీ విచారణపై గుడివాడ, ఉయ్యూరు డివిజన్ల పంచాయతీ అధికారి జి సంపత్ కుమారి బుధవారం కూచిపూడి విచ్చేసి విచారణ నిర్వహించారు. కూచిపూడి గ్రామంలో ఎస్టి బజార్లో పందులు, కోతులు తిరుగుతున్నాయంటూ దీనిపై గ్రామపంచాయతీ ఏ విధమైన చర్యలు తీసుకోవడం లేదంటూ పి పాండురంగారావు ఉన్నతాధికారులకు చేసిన ఫిర్యాదు పై ఆమె విచ్చేసి ఎస్. టి కాలనీలో విచారణ నిర్వహించారు. ఆ ప్రాంతంలో నివసిస్తున్న కుటుంబాలతో పాటు పిఎసిఎస్ డైరెక్టర్ వెలగం శ్రీనివాసరావు, ఎంపీటీసీ వెలగం రమణ నుంచి కూడా వివరాలు సేకరించారు. అనంతరం గ్రామపంచాయతీ కార్యాలయంలో అర్జీదారుడు నుంచి కూడా వివరాలు సేకరించారు. ఈ మొత్తం వివరాలను జిల్లా పంచాయతీ అధికారికి నివేదిక రూపంలో అందించనున్నట్లు ఆమె వివరించారు. ఈమెతోపాటు పంచాయతీ గ్రేడ్ వన్ కార్యదర్శి ఇస్లావత్ భవాని, సచివాలయ గ్రేడ్ 5 కార్యదర్శి కె ఆంజనేయులు, పాల్గొన్నారు.

వీఆర్ఎ మృతికి సంతాపం

పెనమలూరు : ఉప్పులూరు గ్రామ వీఆర్ఏగా అనేక ఏళ్లపాటు సేవలందించిన పోలుకొండ వెంకటేశ్వరరావు(96) అనారోగ్యంతో మృతి చెందటం బాధాకరమని కంకిపాడు మండల పూర్వ తహసీల్దార్ టీవీ సతీష్ అన్నారు. మంగళవారం అనారోగ్యంతో మతి చెందిన వెంకటేశ్వరరావు మతదేహాన్ని బుధవారం సందర్శించారు. వెంకటేశ్వరరావు ఆరు దశాబ్దాలు పైగా గ్రామంలో విఆర్గా సేవలందించి అందరి మన్ననలను పొందారన్నారు .ఈ కార్యక్రమంలో ఆర్ఐ రాజా, పలు గ్రామాల వీఆర్వోలు, వీఆర్ఏలు తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రంలో అరాచకపాలన : కొల్లు

ప్రజాశక్తి-కలక్టరేట్ (కృష్ణా) : రాష్ట్రంలో అరాచక పాలనకు నిదర్శనమే మాజీ ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు మీద హత్యాయత్నం కేసు అని మాజీ మంత్రి టిడిపి పోలిట్ బ్యూరో సభ్యుడు కొల్లు రవీంద్ర అన్నారు. చంద్రబాబు నాయుడు పై హత్యాయత్నం కేసు నమోదు చేయడాన్ని రవీంద్ర తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా ఆయన బుధవారం విలేఖర్లతో మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా నారా చంద్రబాబునాయుడు పర్యటిస్తూ ప్రాజెక్టులపై ఈ ప్రభుత్వం చేస్తున్న అవినీతిని, అక్రమాలను ప్రజలకు వివరిస్తూ, ప్రశ్నిస్తూ ముందుకెళుతుంటే ఈ వైసీపీ నాయకులకు మింగుడు పడడం లేదన్నారు. ప్రాజెక్టుల గురించి నిజానిజాలు ప్రజలకు వివరిస్తున్నాడని అంగళ్లలో చంద్రబాబు పైనే హత్యాయత్నం చేసి, తిరిగి ఆయన పైనే హత్యాయత్నం కేసు పెట్టారు అంటే ఈ రాష్ట్రంలో ప్రజాస్వామ్యం ఎంత ప్రమాదకర పరిస్థితుల్లో వుంది ఈ ఒక్క సంఘటన నిరూపిస్తుందన్నారు. దాడి చేసింది వైసిపి గుండాలు, పక్కనుండి చేయించింది పోలీసులు కానీ కేసులు మాత్రం చంద్రబాబు మీద బనయించడం చూస్తుంటే రాష్ట్రంలో ప్రజాస్వామ్యం ఏ విధంగా ఉందో అర్థం అవుతుందన్నారు. ప్రజాశక్తి-బంటుమిల్లి : చంద్రబాబు నాయుడు మీద హత్యాయత్నం కేసు పెట్టడాన్ని పెడన నియోజకవర్గ టీడీపీ ఇన్చార్జికాగిత కృష్ణప్రసాద్ తీవ్రంగా ఖండించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ప్రజా సమస్యలపై పోరాడుతున్న చంద్రబాబు నాయుడుకి ప్రజల్లో లభిస్తున్న ఆదరణ చూసి ఓర్వలేకే చంద్రబాబు నాయుడు పైన దేవినేని ఉమా పైన తదితర టీడీపీ నాయకులపై హత్యాయత్నం కేసులు బనాయించారని అన్నారు. ఇది దుర్మార్గమైన,హేయమైన చర్యగా అభివర్ణించారు.

ఎపిఐఐసి భూములను పరిశీలించిన జెసి

ప్రజాశక్తి - నందిగామ : నందిగామ మండలం పెద్దవరం గ్రామంలో ఎపిఐఐసికి బదలాయించిన భూములను బుధవారం జాయింట్ కలెక్టర్ సంపత్ కుమార్ నందిగామ ఎమ్మెల్యే మొండితోక జగన్మోహన్‌రావు పరిశీలించారు. నందిగామ మండలంలోని పెద్దవరం గ్రామంలో గత ప్రభుత్వంలో ఎపిఐఐసి (ఆంధ్రప్రదేశ్ పారిశ్రామిక మౌలిక సదుపాయాల సంస్థ)కు కేటాయించిన భూములను పేద రైతులు 80 సంవత్సరాల నుండి ఆక్రమించుకొని సాగు చేసుకుంటున్నామని, తమకు పట్టాలి ఇచ్చి ఆదుకోవాలని రైతులు కోరారు. ఈ సందర్భంగా నందిగామ ఎమ్మెల్యే మొండితోక జగన్ మోహన్ రావు మాట్లాడుతూ పెద్దవరం టిడిపి ప్రభుత్వంలో 186 మంది రైతులకు చెందిన 116 ఎకరాల భూమిని ఎపిఐఐసికి బదలాయించినట్లు తెలిపారు. కానీ రైతులకు ఎటువంటి పరిహారం అందలేదన్నారు. రైతుల సమస్యను కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లగా నేడు జాయింట్ కలెక్టర్ సంపత్ కుమార్ ఆ భూములను పరిశీలించి, పూర్తి సమగ్ర సర్వే చేసి వివరాలతో నివేదిక ఇవ్వాలని ఆర్‌డిఒను ఆదేశించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా జెసి సంపత్ కుమార్ మాట్లాడుతూ పెద్దవరం గ్రామానికి చెందిన ఎపిఐఐసికి బదలాయించిన భూముల విషయాన్ని సిఎం వైఎస్ జగన్ దృష్టికి, పరిష్కారానికి కృషి చేయనున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎపి ఆగ్రో డెవలప్‌మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ మంగునూరు కొండారెడ్డి, నందిగామ ఆర్‌డిఒ రవీంద్రరావు, నందిగామ తహశీల్దార్ నరసింహారావు, ఎంపిటిసి సభ్యులు, గ్రామ రైతులు, స్థానిక ప్రజాప్రతినిధులు, వైఎస్ఆర్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

భూములను పరిశీలిస్తున్న జాయింట్ కలెక్టర్, ఎమ్మెల్యే

రెండో రోజూ రైల్వే కార్మికుల దీక్ష

ప్రజాశక్తి - వన్‌టౌన్ : రైల్వే స్టేషన్లో పనుల నుండి తొలగించబడిన కాంట్రాక్ట్ కార్మికులు రెండో రోజు బుధవారం కూడా నిరసన దీక్షను కొనసాగించారు. డిఆర్‌ఎం ఆఫీస్ వద్ద జరిగిన నిరాహార దీక్షను రైల్వే కాంట్రాక్ట్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు) రాష్ట్ర కార్యదర్శి వివిఎల్ నరసింహులు ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కాంట్రాక్ట్ కార్మికులను రక్షక్, పద్మావతి కాంట్రాక్టు సంస్థలు విధుల్లోకి తీసుకునే విధంగా వేగంగా చర్యలు చేపట్టాలని రైల్వే ఉన్నతాధికారులను కోరారు. కాంట్రాక్టర్లు పాత కార్మికుల స్థానంలో కొత్తవారిని పెట్టి పని చేయించే పద్ధతిని ఆపాలని కోరారు. అనంతరం యూనియన్ జాతీయ నాయకులు రమేష్, రాష్ట్ర కార్యదర్శి నరసింహులు డి.ఆర్.ఎంని కలిసి వినతి పత్రం ఇచ్చి పని కల్పించి కార్మికులకు న్యాయం చేయాలని కోరారు. విజయవాడ పార్లమెంట్ సభ్యులు కేశినేని శ్రీనివాస్ (నాని) డిఆర్ఎంకి రాసిన లేఖను ఆయనకు అందించారు. ఈకార్యక్రమంలో యూనియన్ నాయకులు ఇ.వి. నారాయణ, కార్మికులు పాల్గొన్నారు.

నిరాహార దీక్షలో కూర్చున్న రైల్వే కాంట్రాక్టు కార్మికులు

స్కాలర్‌షిప్ అర్హులకు మెరిట్ కార్డులు

ప్రజాశక్తి - తిరువూరు : నేషనల్ మీన్స్ కం మెరిట్ స్కాలర్‌షిప్‌కు ఎంపికైన విద్యార్థులకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు రవికుమార్ బుధవారం ఎన్ఎం ఎంఎస్ పరీక్ష మెరిట్ కార్డులను అందజేశారు. పాఠశాలలో 2022-23లో నిర్వహించబడిన నేషనల్ మీన్స్ కం మెరిట్ స్కాలర్‌షిప్‌కు 8వ తరగతి విద్యార్థులు తాళ్లూరి భాను శేఖర్, మాతంగి వరుణ్ సందేశ్‌లకు ఎంపికయ్యారని ఆయన తెలిపారు. ఈ విద్యార్థులకు 9వ తరగతి నుండి ఇంటర్మీడియట్ పూర్తయ్యేవరకు ప్రతి సంవత్సరం రూ.12 వేలు చొప్పున ప్రభుత్వం మెరిట్ స్కాలర్‌షిప్‌ను అందజేస్తుందని తెలిపారు. ఈ సందర్భంగా ఆయా విద్యార్థులను ఎన్ఎం ఎంఎస్ పరీక్షకు సన్నద్ధం చేసిన ఉపాధ్యాయులను వారి సేవలను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు జి.రామయ్య, ఎన్.వెంకటేశ్వరరావు, బి.సూర్య, బి.శ్రీరాములు పాల్గొన్నారు.

గోడపత్రిక ఆవిష్కరణ

ప్రజాశక్తి - కంచికచర్ల : ఎపి ఎన్‌జిఒ 21వ రాష్ట్ర కౌన్సిల్ మహాసభకు 21వ తేదీన విజయవాడ ఇందిరా గాంధీ మున్సిపల్ స్టేడియంలో జరిగే మహాసభలను జయప్రదం చేయాలని కంచికచర్ల వీరులపాడు మండలాల ఎన్‌జిఒ అసోసియేషన్ అధ్యక్షుడు ఎవి శివారెడ్డి పిలుపునిచ్చారు. స్థానిక ఎన్‌జిఒ హోమ్‌లో బుధవారం మహాసభల గోడ పత్రిక ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఏపి ఎన్‌జిఒల సంఘం కంచికచర్ల తాలూక అధ్యక్షుడు శివారెడ్డి, ఉపాధ్యక్షులు వి.వెంకటేశ్వరరెడ్డి, దాసు, ట్రెజరర్ షేక్ నాగులు మీరా, పంచాయతీ కార్యదర్శులు సుబ్రహ్మణ్య రవి, పంచాయతీ పారిశుధ్య కార్మికుల జిల్లా అధ్యక్షుడు బెజ్జం భూషణం, బిల్ కలెక్టర్లు గుప్తా, పాల్గొన్నారు.

గోడ పత్రిక ఆవిష్కరిస్తున్న నాయకులు

తోపుడు బండ్లు పంపిణీ

ప్రజాశక్తి - కంచికచర్ల : బిలికంచికచర్ల మండలం : కంచికచర్ల మండలం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో బుధవారం కేశినేని ఫౌండేషన్ ఆధ్వర్యంలో తోపుడు బండ్లు పంపిణీ చేశారు. నందిగామ మాజీ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో చిరు వ్యాపారులు జీవనోపాధికి కేశినేని ఫౌండేషన్ ద్వారా పంపిణీ చేశారు. అలాగే వీరులపాడు మండలం వెల్లంకి గ్రామానికి నూతన మంచినీటి ట్యాంకర్ ను పంపిణీ చేశారు. అనంతరం సినీ నటుడు ప్రిన్స్ మహేష్ బాబు జన్మదిన కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో మండలం టిడిపి అధ్యక్షుడు కోగంటి బాబు, పేరకలపాడు సర్పంచ్ మన్నే సాత్విక, నాయకులు గుత్తా రత్నం, వేమా వెంకట్రావు, తదితరులు పాల్గొన్నారు.

'గ్రామీణ విత్తన ఉత్పత్తి'పై శిక్షణ

ప్రజాశక్తి - ఎ.కొండూరు : మండలంలోని కంభంపాడు గ్రామ సచివాలయంలో బుధవారం జిల్లా వనరుల కేంద్రం విజయవాడ వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో గ్రామీణ విత్తన ఉత్పత్తి పథకం ఖరీఫ్ 2023 సంబంధించి వరి ఎంటియు 1061 రకంపై రైతులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వరిలో మూల విత్తనం, బ్రీడర్ విత్తనం, ఫౌండేషన్ విత్తనం, సర్టిఫైడ్ విత్తనం, ఇలా ట్రూత్‌ఫుల్ లేబుల్ విత్తనం మొదలగు వాటి గురించి జిల్లా వనరుల కేంద్రం ఎఒ బి.సత్యవతి రైతులకు వివరించారు. జన్యు స్వచ్ఛత, భౌతిక స్వచ్ఛత తేమశాతం, మొలక శాతం మొదలగు అంశాల గురించి మండల వ్యవసాయాధికారి షేక్ టిప్పు సుల్తాన్ రైతులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎఇఒ ఎ.రామచంద్రరావు ఆర్‌బికె సిబ్బంది పాల్గొన్నారు.

విద్యుత్ ఉద్యోగుల నిరసన

ప్రజాశక్తి - కంచికచర్ల : విద్యుత్ సంస్థలు ఏర్పాటైన 24 ఏళ్ల తర్వాత .. ఉద్యోగులు తమ డిమాండ్ల సాధన కోసం ఏకంగా నిరవధిక సమ్మెకు దిగుతున్నారు. ఒకవైపు విద్యుత్ చార్జీలు గణనీయంగా పెరుగుతున్న సమయంలో వేతన సవరణ కోరుతూ విద్యుత్ సంస్థల ఉద్యోగులు ఈ నిర్ణయానికి వచ్చారు. రాష్ట్ర విద్యుత్ ఉద్యోగ సంఘాల ఐక్య కార్యాచరణ సమితి (జెఎసి) పిలుపు మేరకు బుధవారం రాత్రి 12 గంటల నుంచి నిరవధిక సమ్మెలో పాల్గొంటున్నట్లు విద్యుత్ ఎఇ కృష్ణారావు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమకు నాలుగు సంవత్సరాల కొకసారి జీతాలు పెరగవలసి ఉండగా ఇప్పటి ప్రభుత్వం జీతాలు పెంచకపోగా తగ్గించడం ఎంత వరకు సమంజసం అని ప్రశ్నించారు. లైన్ ఇన్స్పెక్టర్ ఎం.శ్రీనివాసరావు మాట్లాడుతూ మాకు రావాల్సిన పిఆర్‌సిలు, డిఎలు ఇంతవరకు రాలేదని రెండు సార్లు జెఎసి వారు చర్చలకు వెళ్లినా ఫలితం లేదన్నారు. జూలై 27 నుండి సమ్మె చేస్తున్నామని బుధవారం తమ సిమ్‌కార్డులను ఎఇకి ఇస్తామని అవి అధికారులకు అప్పగించనున్నట్లు తెలిపారు. బుధవారం రాత్రి 12 గంటల నుండి నిరవధిక సమ్మెలో పాల్గొంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో లైన్‌మెన్, ఆర్.రాజ్ కుమార్, ఎస్.సత్యనారాయణ, షేక్ సుభానీ, టి.నాగరాజు, ఎల్‌డిసిలు సుభానీ, ప్రభాకర్, రమేష్, కరెంట్ సిబ్బంది శివ, రాము తదితరులు పాల్గొన్నారు.

సబ్ స్టేషన్ ఎదుట నిరసన తెలుపుతున్న విద్యుత్ శాఖ ఉద్యోగులు

కేశఖండన శాల పరిశీలన

ప్రజాశక్తి - వన్‌టౌన్ : శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి వారి దేవస్థానం ఇంద్రకీలాద్రి కేశఖండనశాలను ఆలయ చైర్మన్ కర్నాటి రాంబాబు బుధవారం ఆకస్మికంగా పరిశీలించారు. సిబ్బంది అందరూ భక్తులతో గౌరవంతో మాట్లాడి అమ్మవారు దేవస్థానానికి మరింత మంచి పేరు వచ్చేలా ప్రవర్తించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో భక్తులను అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు. వారి సూచనలు ఏమైనా ఉంటే సలహాలు, ఫిర్యాదుల పుస్తకంలో నమోదు చేయాలని సూచించారు. అలా నమోదు చేసిన ఫిర్యాదులు, సలహాలను సిబ్బంది ఎప్పటికప్పుడు గమనిస్తూ ఉండాలని కేశఖండనశాల సిబ్బందికి తెలిపారు. పారిశుధ్యం బాగుందని, ఇలాగే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూసుకోవాలని శానిటేషన్ విభాగం సిబ్బందికి సూచించారు.

కేశఖండనశాలను పరిశీలిస్తున్న ఆలయ చైర్మన్ కర్నాటి రాంబాబు

మల్కాపురం సర్పంచ్ పదవికి 2 నామినేషన్లు

ప్రజాశక్తి - జగ్గయ్యపేట: మండలంలోని మల్కాపురం గ్రామ పంచాయతీ సర్పంచ్ ఎన్నిక నామినేషన్ ప్రక్రియ కొనసాగుతుంది. గ్రామ సర్పంచ్ అంభోజీ మణి అనారోగ్యంతో గత సంవత్సరం మతి చెందింది. దీంతో గ్రామంలో సర్పంచ్ ఉప ఎన్నిక జరగనుంది. బుధవారం గ్రామానికి చెందిన అంబోజి పుల్లారావు 2 నామినేషన్ సెట్లను ఎన్నికల రిటర్నింగ్ అధికారి నరసింహారావుకు అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు లక్ష్మిశెట్టి శివరావు, సొసైటీ అధ్యక్షులు ఘనపనేని పిచ్చయ్య చౌదరి, కె.కిరణ్, సాయి, గ్రామ కార్యదర్శి ఎ.శ్రావణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

క్రైస్తవ సంఘ కాపరుల ఆత్మీయ సమావేశం

ప్రజాశక్తి - తిరువూరు : గతంలో తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్నప్పుడు అధినేత చంద్రబాబు నాయుడు పాస్టర్లకు, క్రిస్టియన్ మైనారిటీలకు ఎంతో ప్రాధాన్యత ఇవ్వటమే కాకుండా కొత్తగా నిర్మించే దేవాలయాలకు నిధులు మంజూరు చేసేవారని, ఇప్పుడు అలాంటి పరిస్థితి వైసిపి ప్రభుత్వంలో లేక పాస్టర్లు దయనీయంగా మారుతున్నారని టిడిపి నియోజకవర్గ ఇన్‌చార్జి శావల దేవదత్తు అన్నారు. క్రైస్తవ సంఘ కాపరుల ఆత్మీయ సమావేశం టిడిపి తిరువూరు నియోజవర్గ కార్యాలయంలో మంగళవారం టిడిపి క్రిస్టియన్ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు టి.పుష్పరాజ్ అధ్యక్షతన జరిగింది. తెలుగుదేశం పార్టీ అధికారంలో వచ్చిన వెంటనే నియోజకవర్గంలో ఉన్న ప్రతి చర్చి అభివద్ధికి లక్ష రూపాయలు అందేలా కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు నెట్టెం రఘురాం, మాజీ ఎమ్మెల్యే నల్లగట్ల స్వామిదాస్ తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న దేవదత్తు

క్రీడాకారులకు అభినందన

ప్రజాశక్తి - జగ్గయ్యపేట: సెంట్రల్ జోన్ అంతర్ జిల్లాల టోర్నమెంట్ కృష్ణాజిల్లా జట్టుకు జగ్గయ్యపేట పట్టణానికి చెందిన రాజేష్, సాయి, నాగార్జున అనే విద్యార్థులు ఎంపిక కావడం అభినందనీయమని జగ్గయ్యపేట నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ యువజన నాయకులు సామినేని వెంకట కృష్ణ ప్రసాద్ బాబు అన్నారు. ఈ సందర్భంగా బుధవారం జగ్గయ్యపేట పట్టణంలోని స్థానిక బాయ్స్ హైస్కూల్లో జరిగిన అభినందన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా యువ నాయకులు సామినేని వెంకట కృష్ణ ప్రసాద్‌బాబు పాల్గొని క్రీడాకారులను అభినందించారు. ఈ సందర్భంగా ప్రసాద్‌బాబు మాట్లాడుతూ ఈ నెల 10వ తేదీ నుండి 20వ తేదీ వరకు గుంటూరు జిల్లా పెరిచెర్ల గ్రౌండ్‌లో జరిగే సెంట్రల్ జోన్ అంతర్ జిల్లాల టోర్నమెంట్ కృష్ణాజిల్లా జట్టుకు ముగ్గురు విద్యార్థులు సెలెక్ట్ అవడం సంతోషమన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు ఆకుల శ్రీకాంత్ బాజీ, నాయకులు తాళ్లూరు వెంకటేశ్వర్లు, తాళ్లూరు శివ, వేముల విజయ్, బుజ్జి, భద్ర, కోచ్ రాజేంద్ర పాల్గొన్నారు.

క్రీడాకారులను అభినందిస్తున్న ప్రసాద్‌బాబు

కుట్టుమిషన్లు పంపిణీ చేస్తున్న మల్లికార్జునరావు

కుట్టు మిషన్లు అందజేత

ప్రజాశక్తి - మైలవరం

మదర్ థెరిసా చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచిత టైలరింగ్ శిక్షణ పొందిన మహిళలకు బుధవారం స్థానిక సిఎంఆర్ కళ్యాణ మండపంలో చలవాది మల్లికార్జున్ రావు, రోటరీ క్లబ్ సహకారంతో ఉచితంగా కుట్టు మిషన్లు, మోటార్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా చలవాది మల్లికార్జున రావు మాట్లాడుతూ పేద కుటుంబాల్లో మహిళలు కూడా ఆర్థికంగా ఎన్నో ఇబ్బందులకు గురవు తున్నారని అలాంటి వారికి అండగా ఉండే దుకు మిషన్లు అందిస్తున్నామని అన్నారు. ప్రతి మహిళ తన కాళ్లపై తాను నిలబడి ఆర్థికంగా ఎదగాలన్నారు. ఈ కార్యక్రమంలో చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు చలవాది మధుసూదన్‌రావు, మదర్ థెరిసా ట్రస్ట్ అధ్యక్షురాలు కోయ సుధా, మోస్ట్ చారిటబుల్ ట్రస్ట్ కార్యదర్శి జూలకంటి ప్రసాద్, కోశాధికారి హమీద్ అంజా, సగం జమిల్ రెడ్డి, విజయలక్ష్మి, కవిత తదితరులు పాల్గొన్నారు.

ఆటో దొంగ అరెస్టు

ప్రజాశక్తి మైలవరం : ఆటోల చోరీకి పాల్పడుతున్న వ్యక్తిని అరెస్ట్ చేసినట్లు ఎస్ఐ హరిప్రసాద్ బుధవారం తెలిపారు. వివరాల ప్రకారం ఇటీవల ఆటోలు చోరీకి గురవుతున్నాయన్న ఫిర్యాదుల మేరకు సిఐ మోహన్ రెడ్డి పర్యవేక్షణలో ఎస్సై హరిప్రసాద్ ఆధ్వర్యంలో నిఘా ఏర్పాటు చేశామన్నారు. విజయవాడకు చెందిన జున్నూడి కళ్యాణ్ బుధవారం విజయవాడ రోడ్‌లో ఆటో నడుపుకుంటూ వెళు తుండగా తనిఖీలు చేశామన్నారు. ఈ తనిఖీల్లో కళ్యాణ్ ఆటోని చెక్ చేయగా గతంలో మైలవరంలో చోరీకి గురైన ఆటోగా గుర్తించామని కళ్యాణ్ అదుపులో తీసుకుని విచారణ చేయగా ఆటోను దొంగిలించానని ఒప్పుకున్నాడన్నారు. ఆటో ఖరీదు సుమారు లక్షా 50 వేల వరకు ఉంటుందన్నారు. ఆటోను స్వాధీనం చేసుకొని కళ్యాణ్‌ను కోర్టులోహాజరు పరిచినట్లు ఎస్ఐ తెలిపారు.

బియ్యం అందజేత

ప్రజాశక్తి - జగ్గయ్యపేట: నియోజకవర్గ ముస్లిం మైనార్టీ అధ్యక్షులు, మాజీ మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ షేక్ సత్తార్ పుట్టినరోజు సందర్భంగా వారి అభిమాని షేక్ నాగుల్ మీరా రెండు క్వింటాళ్ల రైస్ బ్యాగులను, అదేవిధంగా జగ్గయ్యపేట పట్టణానికి చెందిన వెండి షరాబు వర్తక సంఘం వారు అన్న క్యాంటీన్‌కి మూడు క్వింటాళ్ల రైస్ బ్యాగులను శ్రీరాం సాయి చేతుల మీదుగా అన్న క్యాంటీన్ నిర్వాహకులు మైనేని రాధాకృష్ణకు అందజేశారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్లు కన్నెబోయిన రామలక్ష్మి, కంచేటి గీతారాణి, నాయకులు షేక్ రఫీ, నాగుల్ మీర తదితరులు పాల్గొన్నారు.

టిడిపితోనే రాష్ట్ర భవిష్యత్తుకు గ్యారెంటీ

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : పట్టణంలో 7వార్డు ఆర్టీసీ కాలనీలో భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో మాజీ శాసనసభ్యులు, తెలుగుదేశం పార్టీ జాతీయ కోశాధికారి రాం రాజగోపాల్ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రాజగోపాల్ ప్రతి ఇంటికి వెళ్ళి రాబోయే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీని గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా వార్డు ప్రజలు వీధిలైట్లు, డ్రైనేజీ, రోడ్లు, తాగునీటి సరఫరా వంటి సమస్యలను తాతయ్య దృష్టికి తీసుకువచ్చారు. రాజగోపాల్ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రాగానే సమస్యలు లేకుండా చేస్తానని హామీ ఇచ్చారు.

క్విట్ ఇండియా ఉద్యమ స్ఫూర్తితో

మోడీ విధానాలపై ఉద్యమిద్దాం

నిరసన ప్రదర్శనల్లో నేతలు

ఉయ్యూరులో...

గన్నవరంలో...

బంటుమిల్లిలో...

చల్లపల్లిలో...

ప్రజాశక్తి-ఉయ్యూరు : క్విట్ ఇండియా ఉద్యమ స్ఫూర్తితో ప్రజలందరూ ఐక్యమై, క్విడ్ కార్పోరేట్ నినాదంతో ముందుకు వచ్చి, మన దేశాన్ని ప్రజలందరూ అన్నం పెట్టే వ్యవసాయాన్ని రక్షించుకోవాలని కౌలు రైతు సంఘం జిల్లా కార్యదర్శి పంచకర్ల రంగారావు విజ్ఞప్తి చేశారు. క్విట్ ఇండియా దినోత్సవం సందర్భంగా బుధవారం ఉయ్యూరులో జరిగిన నిరసన కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, దేశ స్వాతంత్ర పోరాట సంగ్రామంలో మూల మలుపుగా ఉన్న క్విట్ ఇండియా నినాదం దేశ ప్రజలను ఉగ్రూతలూగించిందని, అదే నినాదంతో నేడు క్విడ్ కార్పోరేట్, సేవ్ అగ్రికల్చరల్, సేవ్ ఇండియా నినాదంతో ప్రజలు ముందుకు రావాలని కోరారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ప్రజల ఆస్తులను భారీ పరిశ్రమలను, నౌక, ఎయిర్పోర్ట్, రైళ్లు, బ్యాంకింగ్, ఇన్సూరెన్స్, భారీ పరిశ్రమలు, చివరకు రక్షణ రంగంలో కూడా కారు చౌకగా కార్పొరేట్లకు దోచిపెడుతుందని, ఈ విధానాలను త్రిప్పి కొట్టి, ప్రగతి నిరోధక, మతోన్మాద శక్తులను తరిమికొట్టాలని ఆయన కోరారు. కౌలు రైతు సంఘం జిల్లా అధ్యక్షులు కె శివ నాగేంద్రం మాట్లాడుతూ మోడీ ప్రభుత్వం పారిశ్రామిక రంగంలోనే కాకుండా, వ్యవసాయ రంగాన్ని కూడా కార్పొరేట్లకు దోచి పెట్టాలని, మూడు వ్యవసాయ నల్ల చట్టాలను తీసుకువచ్చిందని దానికి వ్యతిరేకంగా రైతాంగం 13 నెలలపాటు అలుపెరగని పోరాటం చేసి వాటిని వెనక్కి పంపించారని, ఇది రైతాంగ విజయమని అన్నారు. అనంతరం డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని ఆర్డీవో గారికి అందజేశారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు ప్రసాద్, రైతు సంఘం జిల్లా నాయకులు అన్నె సుబ్బారావు, పి దుర్గారావు, కౌలు రైతు సంఘం నాయకులు మాదు నాగేశ్వరావు, సుబ్బారావు ,(బుల్లియ) వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు జువ్వనపూడి వెంకటేశ్వరరావు, డివైఎఫ్ఐ నాయకులు బాజీ బాబు ప్రజాసంఘాల నాయకులు బొల్ల వెంకటేశ్వరావు, పడాల లక్ష్మణ ,జి కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

కేంద్ర ప్రభుత్వ విధానాలపై పోరు

ప్రజాశక్తి-గన్నవరం : గన్నవరం తాసిల్దార్ కార్యాలయం వద్ద కేంద్ర ప్రభుత్వ రైతు, ప్రజా వ్యతిరేక విధానాలు నశించాలని డిమాండ్ చేస్తూ బుధవారంరైతు సంఘం నాయకులు ధర్నా జరిపారు. క్విట్ కార్పొరేట్ అంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా రైతు సంఘం నాయకులు సూరగని సాంబశివరావు మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి అధికారంలోకి వచ్చిన తర్వాత పేదలు, కార్మికులు, కర్షకులు, మధ్యతరగతి జనాలు ఎన్నో అవస్థలకు గురి అవుతున్నట్లు చెప్పారు. గతంలో ఆంగ్లేయులు ఈ దేశం నుండి తరిమికొట్టుటకు తరిమి కొట్టుటకు క్విట్ ఇండియా ఉద్యమం నిర్వహించడం జరిగిందని గుర్తు చేశారు. ఈనాడు మోడీ అవలంబిస్తున్న విధానాలపై కార్మిక కర్షకులు పేదలు ఒక్కటై ఐక్య ఉద్యమాల ద్వారా ఈ మోడీని గద్దెదించాలన్నారు. అందుకోసం మరొక క్విట్ ఇండియా ఉద్యమం లాగా ఉద్యమించాలని సిపిఎం పార్టీ మండల కార్యదర్శి మల్లంపల్లి ఆంజనేయులు అన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలను కాపాడుకోవాలంటే కోమోడీని గద్దించడమే దీనికి ప్రధాన ఉద్దేశం అన్నారు ఈ కార్యక్రమంలో కౌలు రైతు సంఘం మండలనాయకులు జేసుదాసు, సిఐటియు భవన నిర్మాణ కార్మికుల కార్యదర్శి శ్రీనివారెడ్డి, నాయకులు మిరప నాగేశ్వరావు, మరియదాసు తదితరులు పాల్గొన్నారు. తర్వాత తహసీల్దార్‌కు వినతిపత్రం ఇచ్చారు.

ఉంగుటూరులో ఆందోళన..

క్విడ్ కార్పొరేట్ అంటూ ఉంగుటూరులో రైతు సంఘం నాయకులు ఆందోళన జరిపారు.మోడీ ఓడిపోతానే దేశానికి మునిగడ ఉంటుందని నాయకులు అన్నారు. ఈ కార్యక్రమంలో అజ్మీరా వెంకటేశ్వరరావు, మోహన్ రావు, సలీం తదితరులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-చల్లపల్లి :** స్థానిక ప్రధాన కూడలిలో రైతు, కౌలు రైతు,వ్యవసాయ కార్మిక సంఘం సంయుక్త ప్రధానమంత్రి నరేంద్ర మోడీ విధానాలకు వ్యతిరేకంగా క్వీట్ నరేంద్ర మోడీ, సేవ్ ఇండియా, సేవ్ డెమోక్రసీ, సేవ్ పబ్లిక్ సెక్టర్ నినాదాలతో బుధవారం నిరసన వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న జిల్లా కౌలు రైతు సంఘం నాయకులు ఒక రామచంద్ర రావు మాట్లాడుతూ తనకు ప్రధానమంత్రి పదవి ఇస్తే విదేశాల్లో ఉన్న నల్లధనాన్ని దేశానికి తీసుకొచ్చి ప్రతి భారతీయ అకౌంట్లో 15 లక్షలు వేస్తానని చెప్పిన ప్రధానమంత్రి 15 రూపాయలు కూడా ఎకౌంట్లో జమ చేయలేదని ఆరోపించారు. స్వామినాథ సిఫారసు ప్రకారం రైతులకుగిట్టు బాటు ధర ఇచ్చిన హామీని విస్మరించారని విమర్శించారన్నారు. సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తానని నిరుద్యోగులను మోసం చేశారన్నారు. అన్నదమ్ములలా ఉంటున్న హిందువులకు ముస్లింలకు, క్రైస్తవులకు ముస్లింలకు మధ్య మత విద్వేషాలు రెచ్చగొట్టి అరాచకాలు సృష్టిస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. దేశంలో నరమేధ సష్టించటం హత్యలు చేయించడం ఆడవాళ్ళను నగ్నంగా ఊరేగించడం మోడీ విధానాలకు నిదర్శనమని ఆయన అన్నారు. అందుకే నరేంద్ర మోడీని గద్దించే వరకు పోరాటం చేయాలని ప్రజలకు అయినా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు యద్దనపూడి మధు, రైతు తోట కష్ణమూర్తి. సిపిఎం మండల కమిటీ సభ్యులు ఏ భాగ్యరాజ్, కలపాల దావీదు, బల్ల వెంకటేశ్వరరావు, సిహెచ్.ఆదినారాయణ, లంకపల్లి సత్యం, మహమ్మద్ అన్సారి రేపు నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-బంటుమిల్లి :** ఆనాడు బ్రిటిష్ దుర్మార్గ పరిపాలనకు వ్యతిరేకంగా క్విట్ ఇండియా ఉద్యమం ఆగస్టు 9వ తేదీ 1942లో జరిగిందని, అదే స్ఫూర్తితో ఈనాడు కేంద్ర ప్రభుత్వం నరేంద్ర మోడీ పాలనలో కార్మిక వ్యతిరేక, రైతు వ్యతిరేక విధానాలకు, ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా క్విట్ కార్పోరేట్స్, సేవ్ అగ్రికల్చర్ సేవ్ నేషన్ అను నినాదంతో బంటుమిల్లి తహసిల్దార్ ఆఫీస్ వద్ద సిఐటియు ఆధ్వర్యంలో నిరసన తెలియజేశారు. అనంతరం తహసీల్దార్‌కు వినతిపత్రం అందించారు.ఈ కార్యక్రమంలో రైతు సంఘం కష్ణా జిల్లా కార్యదర్శి గౌరిశెట్టి నాగేశ్వరరావు పాల్గొన్న మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం మోడీ పాలనలన కార్పొరేట్లకు అనుకూలంగా కార్మికులకు రైతులకు ప్రజలకు వ్యతిరేకంగా పాలం జరుగుతుందని, అందుచేత క్విట్ ఇండియా స్ఫూర్తితో కేంద్ర ప్రభుత్వ ప్రజా రైతు కానక కార్మిక విధానాలకు వ్యతిరేకంగా పోరాడవలసిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు మాజేటి శ్రీనివాసరావు, సిఐటియు జిల్లా నాయకురాలు పరుచూరి ధనశ్రీ , బంటుమిల్లి మండలం కార్యదర్శి లంక దాసుల అజయ్ ఘోష్, వనె రెడ్డి సుబ్బారావు , చిటికెనేని నాగమల్లి, గౌరిశెట్టి నారాయణరావు ,చిగురుశెట్టి హరిబాబు వంగల రాజు, గోపు వెంకన్న, సమ్మెట వినయ్, కత్తివెన్ను మండలం రైతు సంఘం అధ్యక్షులు పట్టపు యేసు బాబు , నాగిశెటి శేఖర్, శామలరావు పాల్గొన్నారు.

కొండాలమ్మను దర్శించుకున్న జెసి దంపతులు

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : జిల్లాలో ప్రసిద్ధిగాంచి వేమవరం గ్రామములో వేంచేసియున్న శ్రీ కొండాలమ్మ అమ్మవారిని బుధవారం నూతన దంపతులు అయిన కష్ణాజిల్లా జాయింట్ కలెక్టర్ అపరాజితా సింగ్ సిన్సిన్వార్, దేవేంద్ర కుమార్ ఐపీఎస్ లు అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. వీరికి ఆలయ కార్య నిర్వహణాధి కానూరి సురేష్ బాబు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి అమ్మవారి శేష వస్త్రం, అమ్మ వారి చిత్రపటము, ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమములో గుడివాడ ఆర్డిఓ పి పద్మావతి , తహసిల్దార్ అబ్దుల్ రెహ్మాన్ మస్తాన్ , డిప్యూటీ తహసిల్దార్ బి. కనకదుర్గ ఆలయ ధర్మకర్తల మండలి చైర్మన్ శేషం వీర వెంకట కష్ణమూర్తి దేవస్థాన సిబ్బంది మరియు రెవిన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

అక్రమ నిర్మాణాలపై అధికారుల ఆగ్రహం

ప్రజాశక్తి-గన్నవరం : గన్నవరం ప్రాంతంలో నిబంధనలకు విరుద్ధంగా జరుగుతున్న భవన సముదాయ నిర్మాణాలపై సిఆర్‌డిఏ సీరియస్‌గా తీసుకున్నట్లు తెలిసింది. అనుమతులు లేకుండా కడుతున్న భవనాలు, అనుమతి ఒకటి నిర్మాణాలు వేరుగా చేస్తున్న వాటిని పరిశీలన చేసేందుకు రంగం సిద్ధం చేస్తున్నారు. గన్నవరం మండలం దావాజీ గూడెం గ్రామ పరిధిలోని విద్యానగర్ లో ధనుంజయరావు కుటుంబ సభ్యులు, బిల్డర్ తో కలిసి నిబంధనలకు పూర్తి విరుద్ధంగా కడుతున్న అపార్ట్ మెంట్ వ్యవహారాన్ని ప్రస్తుతం ఉన్న సీఆర్డీఏ సీరియస్ గా తీసుకున్నట్లు చెప్తున్నారు. ఈ అపార్ట్మెంట్‌కి 2020లో అప్పటి సీఆర్డీఏ అధికారులు అనుమతులు ఇచ్చారు. నాటి నుండి నిర్మాణాలు కొనసాగుతున్నాయి. అనుమతి మూడు ఫ్లోర్లకు ఉండగా, ఐదు ఫ్లోర్లు నిర్మాణం పూర్తి చేశారు. ఈ నిర్మాణ అనుమతి వ్యవహారంలో ప్రస్తుతం సి ఆర్ డి ఏ లో ఉన్న అధికారి సాయి లీలకు ఏ విధమైన సంబంధం లేదని చెప్పొచ్చు. ఎందుకంటే ఆమె 2022లో అధికారిగా బాధ్యతలు చేపట్టారు. ఏదేమైనా సిఆర్డిఏ ఉన్నతాధికారుల సహకారంతో గన్నవరం నియోజకవర్గంలోని అక్రమ భవన నిర్మాణాలపై కొరడా ఝుళిపిస్తారని సమాచారం.

డ్రైన్లకు మరమ్మతులు లేక పంటలు మునక

- మాజీ ఉపసభాపతి మండలి బుద్ధ ప్రసాద్

ప్రజాశక్తి-అవనిగడ్డ : ప్రభుత్వానికి ముందు చూపు కొరవటం వలననే అవనిగడ్డ నియోజకవర్గంలో రైతులు కడగండ్లకు కారణమని మాజీ ఉపసభాపతి మండలి బుద్ధ ప్రసాద్ తెలిపారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ డ్రైన్లకు మరమ్మత్తులు చేయకపోవడం వల్ల కొద్దిపాటి వర్షాలకి పంట పొలాలు ముంపుకు గురయ్యాయన్నారు. ప్రకాశం బ్యారేజీ వద్ద నీటి నిల్వ చేయకుండా నాట్లు వేసుకునే సమయంలో రైతులను ఇబ్బందులు పాలు చేస్తున్నారన్నారు. ఇటీవల మున్నేరు నుంచి వచ్చిన వరద నీటిని సముద్రానికి వదిలి కాలువలకు సరిపడా నీటి నిల్వ చేయకపోవడం ఆశ్చర్యకరంగా ఉందన్నారు. కనీసం పులిచింతల పట్టిసీమల నుంచి ముందుగా నీటి విడుదల చేసి ఉంటే రైతుకు ప్రస్తుత క్లిష్ట స్థితి వచ్చేది కాదన్నారు. నాట్లు ముమ్మరంగా సాగుతున్న తరుణంలో పాలకులు రైతులను ఇబ్బందులు పాలు చేశారని, మోటార్లు పెట్టి నీరు తోడుకోవాల్సిన దుస్థితి కల్పించారని ఆవేదన వ్యక్తం చేశారు. రైతు వ్యతిరేక ప్రభుత్వం అనడానికి ఇంతకంటే నిదర్శనం ఉండదని బుద్ధ ప్రసాద్ అన్నారు.

వృద్ధాశ్రమంలో అన్నదానం

ప్రజాశక్తి-చల్లపల్లి : కన్నబిడ్డల ఆదరణకు నోచుకోని అనాథ వద్ధుల పట్ల ప్రతి ఒక్కరూ ఆప్యాయత చూపాలని చల్లపల్లి తహసీల్దార్ కే.గోపాలకష్ణ కోరారు. నిమ్మలతోటలోని సీయోను వద్ధాశ్రమంలో చల్లపల్లి మండలం లక్ష్మీపురం వీఆర్వో బెల్లంకొండ గోపికష్ణ - అవిల దంపతుల కుమారుడు బెల్లంకొండ సిద్ధార్థ జన్మదిన వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు. వద్ధులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేయగా తహసీల్దార్ గోపాలకష్ణ ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ కిరణ్ కుమార్, సీనియర్ అసిస్టెంట్ జీఎస్ఆర్ కష్ణమోహన్, రెడ్ క్రాస్ చల్లపల్లి సబ్ బ్రాంచ్ చైర్మన్ నడకుదురు లీలాబ్రహ్మేంద్ర, ఆశ్రమ నిర్వాహకులు శీలం భాస్కరరావు పాల్గొన్నారు.

మహిళలను గౌరవించినప్పుడే సమసమాజ స్థాపన : వీసీ

ప్రజాశక్తి-మచిలీపట్నం రూరల్ : కష్ణా యూనివర్సిటీలో ఇంటర్నల్ కంప్లైంట్స్ సెల్ ఆధ్వర్యంలో బుధవారం విద్యార్థినులకు, మహిళా ఉద్యోగినులకు పని ప్రదేశాలలో లైంగిక వేధింపుల నిరోధక చట్టంపై రాష్ట్ర పూర్వ మహిళా కమిషన్ డైరెక్టర్, మహిళా శిశు సంక్షేమ శాఖ పూర్వ రీజినల్ జాయింట్ డైరెక్టర్, మార్పు ట్రస్ట్ సభ్యురాలు సూయజ్ రావూరి చే అవగాహనా సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న యూనివర్సిటీ వైస్ ఛాన్సెలర్ ప్రొఫెసర్ జి. జ్ఞానమణి మాట్లాడుతూ పని ప్రదేశాలలో మహిళలపై లైంగిక వేధింపుల వలన మహిళల్లో ఉద్యోగం పట్ల నిరాసక్తి ఏర్పడుతుందని, దీని వలన మహిళలు వారి ఉద్యోగాలను సైతం వదులుకున్న సందర్భాలు ఉన్నాయని, ప్రతి ఒక్కరు మహిళలని గౌరవించినపుడే సమసమాజ స్థాపన సాధ్యమవు తుందన్నారు. కష్ణా యూనివర్సిటీ లో విద్యార్థినులకు, ఉద్యోగినులకు అన్ని రకాల సౌకర్యాలు కల్పిస్తూ వారి సాధికారతకు తోడ్పడు తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా సూయజ్ మాట్లాడుతూ పని ప్రదేశాలలో మహిళలను వేధించడం అంటే వారి ప్రాథమిక హక్కులను కాల రాయడమే అన్నారు. ఈ లైంగిక వేధింపుల మూలంగానే మహిళా ఉద్యోగులు వారి ఉద్యోగాలను సైతం వదిలేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమం లో భాగంగా సుయజ్ లైంగిక వేధింపుల గురించి, లైంగిక వేధింపుల బాధితులను ఎలా గుర్తించాలనే అంశం పై అవగాహన కల్పించారు. అంతే గాక పని ప్రదేశాలలో మహిళలు ఎదుర్కొన్న వేధింపులను కేస్ స్టడీస్ రూపంలో వివరించారు. ఈ కార్యక్రమం లో ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజ్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ వై. కె. సుందర కష్ణా, ప్రొఫెసర్ ఎన్. ఉష ఇతర అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

త్రోబాల్ ఛాంప్‌లో ప్రబోధ్ ప్రతిభ

ప్రజాశక్తి-చల్లపల్లి : చల్లపల్లిలోని విజయక్రాంతి జూనియర్ కళాశాలలో ఇంటర్ ఎంపీసీ ద్వితీయ సంవత్సరం చదువుతున్న జనుముల ప్రభోద్ కుమార్ నేషనల్ త్రో బాల్ ఛాంపియన్ షిప్ పోటీల్లో ప్రతిభ కనబర్చినట్లు కళాశాల కరస్పాండెంట్ దుట్టా శివరామప్రసాద్ తెలిపారు. బుధవారం కళాశాలలో జరిగిన అభినందన కార్యక్రమంలో కరస్పాండెంట్ విద్యార్థిని ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆగస్టు 4వ తేదీ నుంచి 6వ తేదీ వరకు పుదుచ్చేరిలో జరిగిన 28వ సబ్ జూనియర్ నేషనల్ త్రో బ్రాల్ ఛాంపియన్ షిప్ బాలుర, బాలికల పోటీలు జరిగినట్లు తెలిపారు. ఆ పోటీల్లో పాల్గొన్న ప్రబోధ్ కుమార్ ఉత్తమ ప్రతిభ కనబర్చటంతో ప్రశంస పత్రాన్ని అందుకున్నట్టు తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థిని, తర్ఫీదునిచ్చిన పిడి కొడాలి ప్రేమ్ బాబును కరస్పాండెంట్, అధ్యాపకులు అభినందించారు.

రాజధాని కార్మికులకు పెండింగ్ పిఎఫ్, జీతాలు చెల్లించండి

సిఆర్‌డిఎ అడిషనల్ కమిషనర్‌కు సిఐటియు నేతల వినతి

ప్రజాశక్తి - విజయవాడ : రాజధాని అమరావతిలో పారిశుధ్య కార్మికులకు 2021వ సంవత్సరం నుండి పెండింగ్లో ఉన్న న్న 18 నెలల పిఎఫ్, మూడు నెలల జీతాల చెల్లింపునకు చర్యలు తీసుకోవాలని కోరుతూ బుధవారం నగరంలోని సిఆర్‌డిఎ కార్యాలయంలో సిఐటియు నేతలు వినతిపత్రం అందజేశారు. అడిషనల్ కమిషనర్ కట్టా సింహాచలంను కార్మికులతోపాటు సిఐటియు నాయకులు సిహెచ్.బాబూరావు, రాజధాని ఏరియా పారిశుధ్య కార్మిక సంఘం గౌరవాధ్యక్షులు ఎం.రవి, సిఐటియు రాజధాని డివిజన్ కార్యదర్శి ఎం.భాగ్యరాజు కలిసి ఈమేరకు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా బాబూరావు మాట్లాడుతూ అసెంబ్లీ, హైకోర్టుల్లో పనిచేస్తున్న హౌస్ కీపింగ్ కార్మికులకు ఎంతోకాలంగా పిఎఫ్ పెండింగ్‌లో ఉందన్నారు. వారికి వెంటనే ఇఎస్ఐ కార్డులు ఇవ్వాలని, అసెంబ్లీలో టెక్నికల్ ఉద్యోగులకు మూడు నెలలుగా పెండింగ్లో ఉన్న జీతాలను వెంటనే చెల్లించాలని కోరారు. సానుకూలంగా స్పందించిన అడిషనల్ కమిషనర్ పారిశుధ్య కార్మికులకు రెండు నెలల జీతాన్ని వెంటనే వారి అకౌంట్లో జమ చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. పెండింగ్ ఉన్న పీఎఫ్ విషయం పరిశీలిస్తామని హామీ ఇచ్చారు.

హకీంజానీ, బెల్లంకొండకు రచయితల సంఘం పురస్కారాలు

హకీంజానీ, బెల్లంకొండ

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : గిడుగు రామ్మూర్తి పంతులు జయంతి సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రచయితల సంఘం తెలుగు భాషా వ్యాప్తికి విశేష కషి చేసిన వ్యక్తులకు తెలుగు భాషా పురస్కారాలను ప్రకటించింది. వేలాది వ్యాసాల ద్వారా తెలుగు భాష, సంస్కృతి వ్యాప్తికి కృషి చేసిన తెనాలికి చెందిన షేక్ అబ్దుల్ హకీంజానీకి, బాలల్లో ఆసక్తికరంగా ఆలోచనల్ని రేకెత్తించే విధంగా బాలసాహిత్యాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లిన చెన్నైకు చెందిన ప్రముఖ బాలసాహితీవేత్త బెల్లంకొండ నాగేశ్వరరావుకు ఈ ఏడాది తెలుగు భాష పురస్కారాలకు రచయితల సంఘం కమిటీ ఎంపిక చేసింది. ఈనెల 29న జరిగే సభలో వీరిని రచయితల సంఘం సత్కరించనుంది.

మొదటిపేజీ తరువాయి

వేటకు వెళితే ఖర్చులు కూడా రాలేదు

వరకు డ్రెయిన్లు, నదిలో నీరు సముద్రంలో కలవలేదు. దీనికితోడు ఉష్ణోగ్రతలు కూడా ఎక్కువగా ఉన్నాయి. దీంతో సముద్ర ఉత్పత్తులు అందుబాటులోకి రాలేదని చెబుతున్నారు. అలాగే జూలై చివరి వారంలోనూ, ఆగస్టు మొదటి వారంలోనూ బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం కారణంగా మత్స్యకారులు వేటకు దూరంగా ఉన్నారు. ఈ నేపథ్యంలో నిషేధం తర్వాత మొదటిసారిగా వెళ్లిన వేటలో నష్టాలు రావడంతో బోట్లను సముద్రంలోకి పంపడానికి ఆలోచిస్తున్నారు. ఉత్పత్తులు దొరకడంపై ముందుగా వేటకు వెళ్లిన బోట్ల యజమానులను ఆరా తీస్తున్నారు.

మత్స్యకారులకు నష్టమే

సముద్రంలో వేటకు వెళ్లే క్రమంలో బోట్ల నిర్వాహకులు గతంలో రోజువారీ కూలి పద్ధతిలో మత్స్యకారులకు నగదు చెల్లించేవారు. అయితే కొన్నేళ్ల క్రితం ఈ పద్ధతిలో మార్పులు చేశారు. పట్టుబడిన సముద్ర ఉత్పత్తుల్లో లక్ష రూపాయల విలువైన ఉత్పత్తులకు రూ.15 వేల చొప్పున చెల్లిస్తున్నారు. దీంతో రోజుల తరబడి సముద్రంలో వేటకు వెళ్లిన మత్స్యకారుల ఆదాయాల్లోనూ కోత పడుతోంది. ఎనిమిది మంది సభ్యుల బృందానికి వారానికి రూ.45 వేల వరకు రావాల్సి ఉండగా, కేవలం రూ.25 వేల నుంచి రూ.30 వేలలోపు మాత్రమే ఆదాయం వస్తోంది.

సంక్షేమ వసతి గృహాల అభివృద్ధికి చర్యలు

ఇప్పుడు ఆ సంఖ్య 75కు చేరిందని తెలిపారు. బలరాంను స్ఫూర్తిగా తీసుకుని మరింత మంది దాతలు ముందుకు వచ్చి విద్యా రంగ అభివృద్ధికి సహకరించాలని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. స్వాతి బలరాం మాట్లాడుతూ ఎన్‌టిఆర్ జిల్లాకు మొట్టమొదటి కలెక్టర్‌గా వచ్చిన ఎస్.డిల్లీరావు జిల్లా అభివృద్ధికి అహర్నిశలూ శ్రమిస్తున్నారని కొనియాడారు. ఇందుకు తన వంతు సహకారం అందించాలనే ఉద్దేశంతో లక్ష రూపాయలు అందించినట్లు చెప్పారు. భవానీపురం సాంఘీక సంక్షేమ వసతి గృహనికి మరో లక్ష రూపాయలు విరాళంగా అందిస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా సాంఘీక సంక్షేమ అధికారిణి బి.విజయభారతి, ఇఇ అనీల్‌కుమార్, డిఇఇ ఎన్ రాయన్న, సహాయ సంక్షేమ అధికారి యు.వి.కోటేశ్వరరావు, వసతి గృహ సంక్షేమ అధికారిణి ఆదిలక్ష్మి, గుత్తేదార్ చండిక రవిశ్రీ బాబు, వేమూరి బలరాం కుటుంబ సభ్యులు రావులపల్లి రఘాన్సీ, తుమ్మల వెంకటరత్నం, సిబ్బంది కందుల మాధవి, నిమ్మగడ్డ కామేశ్వరి, మోర్ల జానకిరావు పాల్గొన్నారు.

అమరావతిలో కాదు... డిస్నీలాండ్లో ఇళ్ల స్థలాలివ్వాలి

అమరావతిలో సెంటు స్థలాల పేరుతో అటు రైతులను, ఇటు పేదలను మోసగిస్తున్నారని విమర్శించారు. డిస్నీల్యాండ్ స్థలంలో కబేళా ఏర్పాటు ప్రయత్నాలను విరమించుకుని పేదలకు ఇళ్ల స్థలాలుగా ఇవ్వాలని కోరారు. లేకపోతే పేదలపక్షాన ప్రత్యక్ష ఆందోళనలకు దిగుతామని హెచ్చరించారు. అలాగే సింగ్ నగర్, రాజరాజేశ్వరి పేటల్లో కట్టి ఖాళీగా ఉన్న జెఎన్ఎన్‌యుఆర్ఎం ఇళ్లను పేదలకు తక్షణమే ఇవ్వాలని కోరారు. జక్కంపూడిలో నిర్మించిన టిట్కో ఇళ్లను లబ్ధిదారులకు కేటాయించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం సెంట్రల్ సిటీ కార్యదర్శి బి.రమణారావు, నేతలు కె.దుర్గారావు, సిహెచ్ శ్రీనివాస్, పీర్ సాహెబ్, నిజాముద్దీన్, సాంబిరెడ్డి, ఓంకార్, అప్పన్న, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

బి-టెక్ సర్టిఫికెట్ పోయినది

విజయవాడ రూరల్ మండలం, గొల్లపూడి కి చెందిన తుపాకుల యోగేంద్ర (తండ్రి) సాంబశివరావు కు చెందిన బి టెక్ సర్టిఫికెట్ పోయినది. తంజావూరు లో ప్రిస్ట్ యూనివర్సిటీ నుండి 2021 లో బిటెక్ (మెకానికల్) పూర్తయింది. బి టెక్ సివిల్ సర్టిఫికెట్ **Regd No 204MEM71022** .ఈ నెల ది. 05.08.2023 వ తేదీన గొల్లపూడి నుండి బైక్ పై కంచికచర్ల వచ్చి సర్టిఫికెట్ జిరాక్స్ తీయించి జుజ్జూరు రోడ్డు వైపు వెళ్తుండగా మార్గమధ్యంలో బైక్ ట్యాంక్ కవర్లో ఉంచిన బి టెక్ సర్టిఫికెట్ పోయినది. పై పేరుతో గల బిటెక్ సర్టిఫికెట్ దొరికిన వారు **9182232831** నెంబర్ కు సమాచారం అందించగలరు.

IN THE COURT OF THE VI ADDL SENIOR CIVIL JUDGE AT VIJAYAWADA
IA No.379/2021 in OS No.619/2015

Between:
Cherukuri Seetha Kumari ...Petitioner/Plaintiff
And
Adusumilli Lakshmi Kumari ...Respondents/Defendants

3rd Respondent:-
Adusumilli Venkateswara Rao @ Chitti Babu, S/o Late Seshagiri Rao, R/o Kowtharam Village, Gudlavalleru Mandal, Krishna Dist.

As per the order of above said Hon□ble Court This paper publication has been published as substitutive service of summons of you and for appearance either by you directly or through your agent, relatives or Advocates on 16-08-2023 at 10-30 AM before the above said Hon□ble Court, if you fails to do so in your absence the said Hon□ble Court Shall pass on orders against you in accordance with law.

Posting Date:16-08-2023

By
GopalaRao Chilakalapudi,
Advocate,
3-14, Venugopalaswamy Temple,
Guntupalli, Vijayawada,
Cell:9849013899

IN THE COURT OF THE VI ADDL SENIOR CIVIL JUDGE AT VIJAYAWADA
IA No.378/2021 in OS No.619/2015

Between:
Cherukuri Seetha Kumari ...Petitioner/Plaintiff
And
Adusumilli Lakshmi Kumari ...Respondents/Defendants

3rd Respondent:-
Adusumilli Venkateswara Rao @ Chitti Babu, S/o Late Seshagiri Rao, R/o Kowtharam Village, Gudlavalleru Mandal, Krishna Dist.

As per the order of above said Hon□ble Court This paper publication has been published as substitutive service of summons of you and for appearance either by you directly or through your agent, relatives or Advocates on 16-08-2023 at 10-30 AM before the above said Hon□ble Court, if you fails to do so in your absence the said Hon□ble Court Shall pass on orders against you in accordance with law.

Posting Date:16-08-2023

By
GopalaRao Chilakalapudi,
Advocate,
3-14, Venugopalaswamy Temple,
Guntupalli, Vijayawada.
Cell:9849013899

IN THE COURT OF THE VI ADDL SENIOR CIVIL JUDGE AT VIJAYAWADA
IA No.377/2021 in OS No.619/2015

Between:
Cherukuri Seetha Kumari ...Petitioner/Plaintiff
And
Adusumilli Lakshmi Kumari ...Respondents/Defendants

3rd Respondent:-
Adusumilli Venkateswara Rao @ Chitti Babu, S/o Late Seshagiri Rao, R/o Kowtharam Village, Gudlavalleru Mandal, Krishna Dist.

As per the order of above said Hon□ble Court This paper publication has been published as substitutive service of summons of you and for appearance either by you directly or through your agent, relatives or Advocates on 16-08-2023 at 10-30 AM before the above said Hon□ble Court, if you fails to do so in your absence the said Hon□ble Court Shall pass on orders against you in accordance with law.

Posting Date:16-08-2023

By
GopalaRao Chilakalapudi,
Advocate,
3-14, Venugopalaswamy Temple,
Guntupalli, Vijayawada.
Cell:9849013899

IN THE COURT OF THE 6th ADDL. DISTRICT JUDGE, KRISHNA AT MACHILIPATNAM.
I.A. No. 159/2023 in I.A. No. 81/2022 in O.S. No. 104/2015

Between :
Althi Krishna Veni ...Petitioner/Plaintiff
And
Althi Karuna and others ...Respondents / Defendants

R11) Althi Jhansi Lakshmi, W/o. Paul Jaya Kumar, Hindu, a/a 60 yrs, House wife, R/o. Sukarlabad, Machilipatnam.
R12) Althi Ashok Kumar, S/o. Paul Jaya Kumar, Hindu, a/a 40 yrs, Employee, R/o. Sukarlabad, Machilipatnam.
R13) Althi Aruna Kumar, S/o. Paul Jayakumar, Hindu, a/a 35 yrs, Employee, R/o. Sukarlabad, Machilipatnam.
R14) Althi Siyoni Kumari, D/o Paul Jayakumar, Hindu, a/a 37 yrs, Employee, R/o. Sukarlabad, Machilipatnam.

పై నెంబరు I.A., No. 159/23 In I.A. No. 81/22 in OS No. 104/2015 రున నోటీసులు అమలు నిమిత్తం ది. 31-8-2023వ తేదీకి వాయిదా అయివున్నది. కావున సదరు వాయిదారోజున పై కోర్టువారి ఎదుట ఉదయం 10-30 గం.లకు నేరుగా గానీ, న్యాయవాది ద్వారా గానీ హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపు కొనగలరు. లేని యెడల మీ పరోక్షమున విచారించి తదుపరి గ్రంథములు జరిపించబడునని యిందు మూలంగా తెలియజేయడమైనది.

మచిలీపట్నం
ది.8-8-2023

ఇట్లు
పేర్ని సురేష్‌బాబు,
న్యాయవాది, మచిలీపట్నం.
సెల్ : 9346422969

IN THE COURT OF THE HON'BLE V JUNIOR CIVIL JUDGE, CITY CIVIL COURT, AT HYDERABAD
0.S.NO.1216 OF 2023

Between:

Union Bank of India, (erstwhile Andhra Bank merged in UBI) Credit Card Division, Koti, Hyderabad, represented by the Senior Manager (Law)
...Plaintiff
And
Sri Vawdauasi Venkata Ramesh,., Slo Late sri Venkata Subba Rao,R/o D. No. 29-28/1-38 Suryaraopet Vijayawada -520002
...Defendant

The plaintiff filed the above numbered suit against you, for recovery of Rs.3,27,912.72Ps.\ (Rupees Three Lakh Twenty Seven Thousand Nine Hundred Twelve and Seventy Two Paise\only) together with subsequent interest @2.95% per month compounded monthly and service charges from date of suit till realization and costs and the same stands posted to 25-09-2023 for your appearance in person or through duly appointed Advocate at 10-30A.M and if you fail to so appear, the matter will be decided on merits, in your absence.

(BY ORDER OF THE COURT)
Sd/- (S.VIKRAMADITYA BABU)
Counsel for the plaintiff
H.No.16-11-16/T/5,
West Prasanthnagar Colony,
Moosarambagh, Hyderabad-500 036

IN THE COURT OF THE VI ADDL SENIOR CIVIL JUDGE AT VIJAYAWADA
IA No.378/2021 in OS No.619/2015

Between:
Cherukuri Seetha Kumari ...Petitioner/Plaintiff
And
A.Lakshmi Kumari ...Respondents/Defendants

2nd Respondent:-
Arikapudi Satyanarayana, S/o Lakshmi Perumallu, R/o Door No.61-24-9, Tagore Street, Ramalingeswara Nagar, Vijayawada
4th Respondent:-
Kosaraju Sunitha, W/o K.Narayana Rao, R/o Door No.61-24-9, Tagore Street, Ramalingeswara Nagar, Vijayawada

As per the orders of said Hon□ble Court This paper publication has been published as substitutive service of summons on both of you and for appearance either by you directly or through your agent, relatives or Advocates on 16-08-2023 at 10-30 AM before the above said Hon□ble Court, if both of you fails to do so in your absence the said Hon□ble Court Shall pass on orders against you in accordance with law.

Posting Date:16-08-2023

By
GopalaRao Chilakalapudi,
Advocate,
3-14, Venugopalaswamy Temple,
Guntupalli, Vijayawada.
Cell:9849013899

శ్రీయుత ఏలూరు అదనపు సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
O.S. 185/2016

బిట్వీన్:
మహంతి గాంధి **-వాది**
మరియు
నందనంపాటి రామారావు (డైడ్)
నందనంపాటి లక్ష్మితులసి వగైరాలు
-ప్రతివాద్లు

పై నంబరు వ్యాజ్యములో ప్రతివాదియైన నందనంపాటి రామారావు చనిపోయినందున అతని వారసులుగా నందనంపాటి లక్ష్మితులసి, W/o. (లేటు) రామారావు, హిందు, స్త్రీ, వయస్సు 68 సం॥లు, డోరు నెం. 3-1-74, STBL కాలనీ, తాడిగడప (V), పెరికీడు మండలం, కృష్ణా జిల్లా, (2) నందనంపాటి కుమార్, తండ్రి: (లేటు) రామారావు, హిందు, పురుష, వయస్సు 42 సం॥లు, R/o. 3-1-74, STBL కాలనీ, తాడిగడప (V), పెరికీడు మండలం, కృష్ణా జిల్లా మిమ్ములను D2, D3 లుగా శ్రీ కోర్టు వారు సదరు వ్యాజ్యములో చేర్చి మీకు ది. 18-8-2023వ తేదీన వాయిదా వేసియున్నారు. **దివి. 18-8-2023వ తేదీన మీరు స్వయంగా గాని, వకీలు ద్వారా గాని పై కోర్టు వారి సమక్షంలో ఉదయం 10.30 ని॥లకు** హాజరు కావలసి యున్నది. అట్లు కాని యెడల మీ పరోక్షమున తీర్మానించబడునని ఇందుమూలముగా తెలియపర్చడమైనది.

M.V.NARAYANA RAJU
ఏలూరు Advocate, Eluru
ది.8-8-23 Cell: 9440572863

IN THE COURT OF THE VI ADDL SENIOR CIVIL JUDGE AT VIJAYAWADA
IA No.379/2021 in OS No.619/2015

Between:
Cherukuri Seetha Kumari ...Petitioner/Plaintiff
And
A.Lakshmi Kumari ...Respondents/Defendants

2nd Respondent:-
Arikapudi Satyanarayana, S/o Lakshmi Perumallu, R/o Door No.61-24-9, Tagore Street, Ramalingeswara Nagar, Vijayawada
4th Respondent:-
Kosaraju Sunitha, W/o K.Narayana Rao, R/o Door No.61-24-9, Tagore Street, Ramalingeswara Nagar, Vijayawada

As per the orders of said Hon□ble Court This paper publication has been published as substitutive service of summons on both of you and for appearance either by you directly or through your agent, relatives or Advocates on 16-08-2023 at 10-30 AM before the above said Hon□ble Court, if both of you fails to do so in your absence the said Hon□ble Court Shall pass on orders against you in accordance with law.

Posting Date:16-08-2023

By
GopalaRao Chilakalapudi,
Advocate,
3-14, Venugopalaswamy Temple,
Guntupalli, Vijayawada.
Cell:9849013899

IN THE COURT OF THE VI ADDL SENIOR CIVIL JUDGE AT VIJAYAWADA
IA No.377/2021 in OS No.619/2015

Between:
Cherukuri Seetha Kumari ...Petitioner/Plaintiff
And
A.Lakshmi Kumari ...Respondents/Defendants

2nd Respondent:-
Arikapudi Satyanarayana, S/o Lakshmi Perumallu, R/o Door No.61-24-9, Tagore Street, Ramalingeswara Nagar, Vijayawada
4th Respondent:-
Kosaraju Sunitha, W/o K.Narayana Rao, R/o Door No.61-24-9, Tagore Street, Ramalingeswara Nagar, Vijayawada

As per the orders of said Hon□ble Court This paper publication has been published as substitutive service of summons on both of you and for appearance either by you directly or through your agent, relatives or Advocates on 16-08-2023 at 10-30 AM before the above said Hon□ble Court, if both of you fails to do so in your absence the said Hon□ble Court Shall pass on orders against you in accordance with law.

Posting Date:16-08-2023

By
GopalaRao Chilakalapudi,
Advocate,
3-14, Venugopalaswamy Temple,
Guntupalli, Vijayawada.
Cell:9849013899

బాల్య వివాహాల నివారణ, అక్షరాస్యత పెంపే

కళ్యాణమస్తు లక్ష్యం : కలెక్టర్



ప్రజాశక్తి కలక్టరేట్ (కృష్ణా) : వైయస్సార్ కళ్యాణమస్తు, షాదీ తోఫా పథకాల క్రింద మూడో విడత ఏప్రిల్-జూన్ 2023 త్రైమాసికంలో రాష్ట్రవ్యాప్తంగా వివాహం చేసుకున్న అర్హులైన జంటలకు ఆర్థిక సాయం బుధవారం సీఎం తాడేపల్లి క్యాంప్ కార్యాలయం నుండి బటన్ నొక్కి తల్లుల ఖాతాల్లో జమ చేశారు. జిల్లా కలెక్టర్ పి రాజాబాబు బుధవారం కలెక్టరేట్ నుండి ఈ కార్యక్రమం వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొని, అనంతరం కష్ణాజిల్లాలో 727 జంటలకు రు.5.76 కోట్ల రూపాయలు నమూనా చెక్కు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నిరుపేదలైన తల్లిదండ్రులు తమ పిల్లలను బాగా చదివించి వారి పెళ్లిళ్ల అప్పులు పాలవకుండా గౌరవప్రదంగా జరిపించాలని కోరుకుంటారని, అలా పేదరికంలో ఉన్న ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ, దివ్యాంగుల, భవన నిర్మాణ కార్మికుల కుటుంబాల్లోని ఆడపిల్లల కోసం ప్రభుత్వం వైయస్సార్ కళ్యాణమస్తు వైయస్సార్ షాదీ తోఫా అమలు చేస్తున్నదని అన్నారు. బాల్య వివాహాలు నిషేధించాలని అక్షరాస్యత పెంచాలని ఈ పథకాల లక్ష్యం అన్నారు. ఈ పథకాల కింద జిల్లాలో మొదటి రెండు విడతల్లో 563 జంటలకు 4.41 కోట్లు పంపిణీ చేయగా బుధవారం మూడో విడత పంపిణీ చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ముడా చైర్ పర్సన్ బొర్ర లక్ష్మి దుర్గ నాగ భవాని, మాజీ మున్సి పల్ చైర్మన్ షేక్ సిలార్ దాదా డిఆర్డిఏ పిడి పిఎస్ఆర్ ప్రసాద్, సచివాలయ సిబ్బంది, పలువురు లబ్ధిదారులు పాల్గొన్నారు.

ఎంపిడిఒను అభినందిస్తున్న నాయకులు

ఎంపిడిఒకు పలువురు అభినందనలు

ప్రజాశక్తి-పమిడిముక్కల : పమిడిముక్కల మండల ఎండిఒగా నియమితులైన సిహెచ్ విఠల్ రావును పలువరు కలసి అభినందించారు. విఠల్‌రావు అల్లూరి సీతారామరాజు జిల్లా నుండి బదిలీపై పమిడిముక్కల మండలానికి వచ్చారు. ఈ సందర్భంగా సిహెచ్ విఠల్‌పాల్‌ను ఆయన కార్యాలయంలో పమిడి ముక్కల మండల ఉపాధ్యక్షులు కొడమంచిలి మహేష్, ఐనంపూడి మాజీ సర్పంచ్ బొల్లా సాంబశివరావు, వైయస్సార్ పార్టీ నాయకులు బండ్లపల్లి శ్యామ్ తదితరులు కలిసి అభినందించారు. ఈ సందర్భంగా విఠల్‌రావు మాట్లాడుతూ గురువారం మండల సర్వసభ్య సమావేశానికి అధికారులు, ప్రజాప్రతినిధులు అందరూ హాజరుకావాలని కోరారు.

జాతీయ జెండాల ప్రదర్శన

ప్రజాశక్తి-గుడివాడ : ఆజాదీక అమత్ కార్యక్రమంలో భాగంగా ఆగస్టు 15వ తేదీ నిర్వహించే స్వతంత్ర దినోత్సవ వేడుకలకు తపాలాశాఖ ఆధ్వర్యంలో నామ మాత్రపు రుసుముతో త్రివర్ణ పతాకాలు అందిస్తున్నటు గుడివాడ హెడ్‌పోస్ట్ ఆఫీస్ సూపరిండెంట్ మద్దిపట్ల శ్రీనివాసమూర్తి తెలిపారు. బుధవారం స్థానిక హెడ్ పోస్ట్ ఆఫీస్‌లో ఆగస్టు 15వ తేదీ ప్రజలకు కేవలం 25 రూపాయల నామమాత్రపు రుసుముతో అందించే జాతీయ పతాకాలను సూపరిండెంట్ మద్దిపట్ల శ్రీనివాసమూర్తి హాస్టల్ సిబ్బందితో కలిసి ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో పోస్టల్ సిబ్బంది పాల్గొన్నారు.

గుత్తా చంటి వితరణ : ఆగస్టు 15 సందర్భంగా ప్రతి ఇంటి మీద మన జాతీయ జెండా ఎగరాలని స్వాతంత్ర దినోత్సవం పురస్కరించుకొని దానికి పదివేల రూపాయలు చెక్‌ను గుత్త శివరామకష్ణ (చంటి) గుడివాడ పోస్టల్ డిపార్ట్మెంట్‌కి అందజేశారు. ఈ కార్యక్రమంలో విజయవాడ మెట్రో పాలిటెక్ మెజిస్ట్రేట్ దేవు నరసింహారావు పోస్టల్ మేనేజర్ సిబ్బంది పాల్గొన్నారు.

విద్యుత్ స్తంభాలు ఏర్పాటు

ప్రజాశక్తి-గూడూరు : గూడూరు మండలం గూడూరు గ్రామపంచాయతీ పరిధిలో గల వివిధ ప్రాంతాలలో బుధవారం నూతన విద్యుత్ స్తంభాలు, వైర్ల ఏర్పాటు చేశారు. ఇందుకు గాను గ్రామ సర్పంచ్ లింగం సులోచనరాణి పంచాయతీ నిధులు సుమారు 8,00,000 రూపాయలు వెచ్చించి నూతన స్తంభాలు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా గూడూరు మండల పరిషత్ అధ్యక్షులు సంగా. మధుసూధనరావు విచ్చేసి శంఖుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో వీరితో పాటు జడ్పీటీసీ వేముల. సురేష్ రంగబాబు, వైస్సార్సీపీ వర్కింగ్ ప్రెసిడెంట్ మెంబెర్ మోటేపల్లి. రత్నరావు,వైస్సార్సీపీ నాయకులు లింగం విజయకుమార్ మరియు విద్యుత్ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రతిఒక్కరూ బాలల హక్కులు కాపాడాలి

ప్రజాశక్తి-అవనిగడ్డ : బాలల చదువు సంరక్షణ కోసం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తోందని, వారి హక్కులకు భంగం కలగకుండా చూడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరి పైన ఉందని సమగ్ర శిశు అభివద్ధి సేవా పథకం ప్రాజెక్టు డైరెక్టర్ పి సువర్ణ కుమారి తెలిపారు. బుధవారం అవనిగడ్డ లోని తాసిల్దార్ కార్యాలయం సమావేశం మందిరంలో బాలల చట్టాలు అవగాహన సామర్థ్యం పెంపు అనే అంశంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సువర్ణ కుమారి మాట్లాడుతూ బాల కార్మిక వ్యవస్థ నిర్మూల కోసం బాల్యవివాహాలు అరికట్టేందుకు ప్రతి ఒక్కరూ కషి చేయాలని సూచించారు. ఈ సందర్భంగా బాలల హక్కుల పరిరక్షణ పై అవగాహన కల్పించారు. 14 సంవత్సరాల లోపు పిల్లలంతా బడిలో ఉండేలా చూడాలని సూచించారు. అదేవిధంగా బాల్య వివాహాల పైన ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర చైల్డ్ ప్రొటెక్షన్ కమిటీ సభ్యులు డాక్టర్ రాజేంద్రప్రసాద్, చైల్డ్ ప్రొటెక్షన్ ఇంచార్జ్ జాన్సన్ లీగల్ అడ్వైజర్ శ్రీహరి, కోఆర్డినేటర్ నాగరాజు, సిడిపిఓ శేషు కుమారి, ఏఎస్ఐ సారది, పాల్గొన్నారు.

మాట్లాడుతున్న సువర్ణ కుమారి

అమరవీరుల త్యాగాలను మరువకూడదు

ప్రజాశక్తి-గన్నవరం : గన్నవరం మండలం అల్లాపురం గ్రామంలో బుధవారం ఆజాదికా అమతోత్సవ లో భాగములో శిలాఫలకాన్ని అల్లాపురం సర్పంచ్ డొక్కు సాంబ శివ వెంకన్న బాబు ఆవిష్కరిం చారు. దేశ కోసం ప్రాణత్యాగాలు చేసిన అమరవీరులను స్మరించుకొని వారు చేసిన త్యాగానికి గుర్తుతెచ్చుకొని వారి సేవలను కొనియాడారు . ఈ కార్యక్రములో భాగముగా శిలాఫలకం ఆవిష్కరణ , పంచ ప్రాణ ప్రతిజ్ఞ, వసుధ వందనం, అమరవీరులకు వందనం , జండా వందనం చేశారు. ఈ కార్యాక్రములో పంచాయతీ కార్యదర్శి ఏ ఎస్ ఆర్ కోటేశ్వరరావు, గ్రామపంచాయతీ వార్డు మెంబర్లు , సచివాలయ సిబ్బంది , వాలంటీర్లు పాల్గొన్నారు.

నా దేశం నా భూమి అన్న భావన పెరగాలి : సర్పంచ్,

దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 75 సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా గన్నవరం మండలం కేసరపల్లిలో బుధవారం నా భూమి నా దేశం అనే కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ చేబ్రోలు లక్ష్మీమౌనిక ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా సచివాలయం వద్ద మొక్కలు నాటారు. అనంతరం అమరవీరుల శిలాఫలకం వద్ద దీపాలు వెలిగించి జాతీయ జండాను ఆవిష్కరించారు. **ప్రజాశక్తి-ఉయ్యూరు :** దేశ అభ్యున్నతకి పాటుపడి ప్రాణత్యాగం చేసిన త్యాగధనులైన మహాత్ములను స్మరిం చుకుని గౌరవించడం నిజమైన నివాళులని ఏజీ అండ్ ఎస్ డిగ్రీకళాశాల ప్రిన్సిపాల్ వి.శ్రీరామ్ అన్నారు. అజాదికా అమత్ మహెూత్సవంలో భాగంగా బుధవారం కళాశాలలో భూమి నాదేశం కార్యక్రమం నిర్వహించి ఎన్ఎస్ఎస్ విద్యార్థులతో కలసి మొక్కలు నాటారు. ఎన్ఎ స్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ కే.శేఖర్బాబు, ఎండి నూర్ పాల్గొన్నారు. **ప్రజాశక్తి-చల్లపల్లి :** చల్లపల్లి మండలం లక్ష్మీపురంలో నా భూమి - నా దేశం కార్యక్రమం జరిగింది. అవనిగడ్డ ఎమ్మెల్యే సింహాద్రి రమేష్ బాబు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, మొక్కలు నాటారు.నా భూమి - నా దేశం స్మారక స్థూపం ఆవిష్కరించి, విద్యార్థులతో కలిసి ప్రతిజ్ఞ చేశారు. నియోజకవర్గ యువనాయకుడు సింహాద్రి వికాస్ బాబు, సర్పంచ్ కొల్లూరు కోటేశ్వరరావు పంచాయతీ కార్యదర్శి ఆకుల సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-అవనిగడ్డ :** మండల పరిధిలోని దక్షిణ చిరువోలు లంక గ్రామంలో నా భూమి నా దేశం నేల తల్లికి నమస్కారం అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామంలోని ఎస్సీ కాలనీలో సామాజిక భవనం వద్ద నిర్వహించిన కార్యక్రమంలో ఎంపీపీ తుంగల సుమతిదేవి జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం జడ్పిటిసి చింతలపూడి లక్ష్మీనారాయణ, తాసిల్దార్ ఎల్ వి ఎస్ రామకష్ణ, గ్రామ సర్పంచ్ సనక సుబ్రహ్మణ్యం మొక్కలు నాటారు ఈ సందర్భంగా రిటైర్డ్ ఎస్సై బుస బాబురావు సునందమ్మ దంపతులతో పాటు గ్రామంలోని సీనియర్ సిటిజన్స్ మహిళలను ఘనంగా సత్కరించారు. వైసిపి మండల పార్టీ కన్వీనర్ రేపల్లె శ్రీనివాసరావు, మండల కో ఆప్షన్ సభ్యులు షేక్ నజీర్ భాష, మాజీ సర్పంచ్ బుస్సా భాగ్యలక్ష్మి ,పార్టీ నాయకులు కిషోర్ పలువురు గ్రామ పెద్దలు పాల్గొన్నారు. **ప్రజాశక్తి ఘంటసాల :** ఘంటసాల గ్రామంలో ఎంపీడీవో కె.వి.సుబ్బారావు, సర్పంచ్ బి. వెంకటేశ్వరమ్మ, కార్యదర్శి జయలక్ష్మి పాల్గొనగా, కొడాలి గ్రామంలో తహసీల్దార్ బి.రామానాయక్, సర్పంచ్ చలపాటి రాణి, పంచాయతీ కార్యదర్శి సిహెచ్.వి.ఎస్.నాగమణి, హెచ్‌ఎం మురళీకష్ణ పాల్గొనగా, ఘంటసాలపాలెంలో ఎంఈవో -2 ఎండి.మోమిన్, పంచాయతీ సర్పంచ్ దోనె రజని - దోనె వెంకటేశ్వరరావు, కార్యదర్శి బోలెం అర్జునరావు, చిట్టూర్పు గ్రామంలో ఏవో కె.మురళీకష్ణ, సర్పంచ్ గూడపాటి వెంకటేశ్వరరావు, పంచాయతీ కార్యదర్శి ఎన్.శ్రీలక్ష్మి కష్ణవేణి పాల్గొనగా, చిలకలపూడి గ్రామంలో పిఆర్ ఏఈ నాగేశ్వరరావు, సర్పంచ్ కొణతం విజయలక్ష్మి, పంచాయతీ కార్యదర్శి యార్లగడ్డ శివరామప్రసాద్, సచివాలయ ఉద్యోగులు, ఉపాధిహామీ పథకం సిబ్బంది, పంచాయతీ, అంగన్వాడీలు, వెలుగు సిబ్బంది, వలంటీర్లు పాల్గొన్నారు. ఆయా గ్రామాల్లో నేల తల్లికి నమస్కారం - శిలాఫలకం వద్ద వీరులకు వందనం, జాతీయ పతాకాన్ని ఎగుర వేసి గౌరవ వందనం చేసి పలు పాఠశాలల వద్ద, సచివాలయాల వద్ద పూలమొక్కలు నాటారు. **ప్రజాశక్తి - వన్‌టౌన్ :** వన్‌టౌన్‌లో గల పొట్టి శ్రీరాములు చలవాది మల్లిఖార్జునరావు కాలేజీ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ కళాశాలలోని ఎన్.యస్.యస్. యూనిట్ వారి ఆధ్వర్యంలో బుధవారం దత్తత గ్రామమైన గొల్లపూడిలో కళశాల సెక్రటరీ పి. లక్ష్మణస్వామి పర్యవేక్షణలో "మేరా మట్టి - మేరా దేశ్' పిలుపులో భాగంగా 100 మొక్కలను నాటారు. మొదటి మొక్కను కళాశాల సెక్రటరీ పి. లక్ష్మణస్వామి నాటగా, కళశాల ప్రిన్సిపాల్ డా. జె. లక్ష్మీ నారాయణ, వైస్ ప్రిన్సిపాల్ పతాంజలి శాస్త్రి, ఎన్.యస్.యస్. ప్రోగ్రామ్ ఆఫీసర్ బి.శ్రీకాంత్ రెడ్డి, కళాశాల ప్లేస్‌మెంట్ ఆఫీసర్ డా. యస్. మణికంఠ, కళాశాల విభాగాధిపతులు డా. వి. విజయ దుర్గ ప్రసాద్, డి. దుర్గప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

అగ్నిప్రమాద బాధితులకు ఆర్థిక చేయూత

ప్రజాశక్తి-గూడూరు : గూడూరు మండలం మల్లవోలు శివారు ముత్రాసిపాలెంలో జరిగిన అగ్నిప్రమాదంలో బండారు కుమారికి చెందిన తాటాకు ఇల్లు బుధవారం అగ్నికి ఆహుతి అయింది. స్థానికుల ద్వారా సమాచారం తెలుసుకున్న మచిలీపట్నం అగ్ని మాపక సిబ్బంది మంటలను అదుపుచేశారు.గూడూరు మండల వ్యవసాయ సలహా మండలి ఛైర్మెన్ పర్ణం పెదబాబు ఘటన స్థలానికి వెళ్లి బాధితులను పరామర్శించారు.అనంతరం బాధిత కటుంబానికి వైయస్సార్ పార్టీ తరుపున ఐదు వేలు నగదు,ఇరవై కేజీల బియ్యం,వంట సామాగ్రి అందించడం జరిగింది.స్వశ్చంద సంస్థలు దాతలు ఆ కుటుంబాన్ని ఆదుకోవాలని కోరారు.

చిరంజీవిని విమర్శించే అర్హత వైసిపి నాయకులకు లేదు

ప్రజాశక్తి-అవనిగడ్డ : సినీ నటుడు, మాజీ కేంద్రమంత్రి మెగాస్టార్ చిరంజీవిని విమర్శించే అర్హత వైసిపి నాయకులకు లేదని జనసేన జిల్లా అధికార ప్రతినిధి రాయిపూడి వేణుగోపాల్ అన్నారు. బుధవారం పార్టీ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ చిరంజీవి మంత్రులకు, వైసీపీ నాయకులకు రాష్ట్ర అభివద్ధి కోసం ఒక సూచన చేస్తే వైసిపి నాయకులు నోటికి వచ్చినట్లు అవాకులు చవాకులు పేలుతున్నారని, చిరంజీవిని విమర్శించే అర్హత మీలో ఒకరికైనా ఉందా అని ప్రశ్నించారు. రాష్ట్ర విభజనను వ్యతిరేకించడమే కాక ప్రత్యేక హెూదా కోసం ప్లే కార్డులు ప్రదర్శించడం, హైదరాబాదును కేంద్రపాలిత ప్రాంతంగా ప్రకటించాలని డిమాండ్ చేయడంతోపాటు కోవిడ్ సమయంలో ఆక్సిజన్ బ్యాంకులు ఏర్పాటు చేసి ప్రజలకు సేవలందించారని అన్నారు. అదేవిధంగా సినీ కార్మికుల కోసం అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపట్టారని, అలాగే ఆయనపై నోటికి వచ్చినట్టు మాట్లాడటం సిగ్గుచేటు అన్నారు. ఈ కార్యక్రమంలో అవనిగడ్డ మండల పార్టీ అధ్యక్షులు గుడివాడ శేషుబాబు, కార్యదర్శి తుంగల నరేష్, ఎంపిటిసి సభ్యులు బొప్పన భాను, పార్టీ నాయకులు బొప్పన పథ్వి, బచ్చు కష్ణకుమారి, భోగాది లక్ష్మీరాజ్యం, గుడివాక రామాంజనేయులు, పప్పు శెట్టి శ్రీను, ఆకుశెట్టి రవి, తోట ఆంజనేయులు పాల్గొన్నారు

నారాయణపురంలో రోడ్డు నిర్మాణం

ప్రజాశక్తి-పమిడిముక్కల : వైయస్ జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం ప్రజా సంక్షేమ ప్రభుత్వమని, నారాయణపురంలో రోడ్డు నిర్మాణం చేపడు తున్నామని పమిడిముక్కల మండల ఉపాధ్యక్షులు గంజాల సీతారామయ్య అన్నారు. బుధవారం పమిడిముక్కల మండలం లోని కష్ణాపురం పంచాయతీ పరిధిలో నారాయణపురంలో రోడ్డు నిర్మాణం చేపట్టారు. ఈ సందర్భంగా సీతారామయ్య మాట్లాడుతూ గ్రామాల అభివద్ధి ధ్యేయంగా వైయస్ జగన్మోహన్‌రెడ్డి సచివాలయ వ్యవస్థ ప్రవేశపెట్టారన్నారు. ఈ కార్యక్రమంలో వీఆర్వో మోహన్‌రావు, మండల ఈఓపిఆర్‌డి వెంకటేశ్వరరావు, కష్ణాపురం గ్రామ సెక్రెటరీ మండవ వెంకటవిద్యాధర్, వెయ్యల ప్రసాద్, పియ్యల ఆదిశేష్, డొక్కుమాల గురవయ్య తదితరులు పాల్గొన్నారు.

మంచినీటి సమస్య పరిష్కారానికి కృషి

ప్రజాశక్తి - వన్‌టౌన్ : స్థానిక 55వ డివిజన్ లోగల పలు ప్రజా సమస్యలు పరిష్కారానికై బుధవారం పశ్చిమ శాసనసభ్యులు వెలంపల్లి శ్రీనివాసరావు అధికారులతో కలిసి డివిజన్ లో విస్తతంగా పర్యటించారు. ఈ సందర్భంగా వెలంపల్లి మాట్లాడుతూ కొండప్రాంతం కావడంతో కొంత మంచినీటి కష్టాలు ఉన్నాయని, ఆ సమస్యను పరిష్కరించేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. డివిజన్ కార్పొరేటర్ శీరంశెట్టి పూర్ణచంద్ర రావు, వైసీపీ నాయకులు నాహిద్, సుభానీ ఖాన్,వాసా బాబు, బాజీ బాబా, పల్లె బాబు, జీవన్, డేవిడ్, బూదాల శ్రీను, పాల్గొన్నారు

దేశం కోసం పునరంకితమవుదాం: కలెక్టర్ డిల్లీరావు

ఆందోళన చేస్తున్న స్థానికులు హాజరైన బాబూరావు

'వాంబే కాలనీలో రిజిస్ట్రేషన్ వెంటనే పూర్తి చేయాలి'

ప్రజాశక్తి - అజిత్ సింగ్‌నగర్ : వాంబే కాలనీ 60.వ డివిజన్లో ఇళ్ల రిజిస్ట్రేషన్లు వెంటనే పూర్తి చేయాలని, ఎలాట్మెంట్, కొనుగోలుదారులకు రిజిస్ట్రేషన్లు చేయాలని, బ్యాంకు రుణాలు రద్దుచేసి ప్రస్తుతం ఉన్న డాక్యుమెంట్లు ఆధారంగా రిజిస్ట్రేషన్లు చేయాలని కోరుతూ బుధవారం వాంబే కాలనీ "ఈ" బ్లాక్ వద్ద ఇళ్ళ రిజిస్ట్రేషన్ సాధన కమిటీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు సిహెచ్.బాబూరావు మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 4 సంవత్సరాలు కావస్తుందని ఆగస్టు నెలాఖరులోపు ఇళ్లకు రిజిస్ట్రేషన్ చేసి పట్టాలు ఇవ్వాలని ఇచ్చే పట్టాలు కూడా ప్రభుత్వ బ్యాంకుల్లో రుణాలు ఇచ్చేలా ఉండాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ సెంట్రల్ సిటీ కార్యదర్శి బి.రమణరావు, నగర కార్యదర్శి వర్గ సభ్యులు కె.దుర్గారావు, నగర కమిటీ సభ్యులు ఎస్.కె పీరు సాహెబ్, స్థానిక సిపిఎం నాయకులు పాల్గొన్నారు.

సిద్ధార్థ మహిళా జూనియర్ కళాశాల విద్యార్థి ప్రతిభ

ప్రజాశక్తి - ఎడ్యుకేషన్ : రాష్ట్రస్థాయి జూనియర్ బ్యాడ్మింటన్ ఛాంపియన్‌షిప్ టోర్నమెంట్‌లో నగరంలోని సిద్ధార్థ మహిళా జూనియర్ కళాశాల విద్యార్థిని టి.సూర్య చరిష్మ ప్రతిభ కనపరచి పతకాలు సాధించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్.పద్మజ తెలిపారు. బుధవారం లబ్బీపేటలోని కళాశాల ప్రిన్సిపల్ ఛాంబర్‌లో పతకాలు సాధించిన చరిష్మను కళాశాల అధ్యాపక బృందం అభినందించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ పద్మజ మాట్లాడుతూ జులై 28 నుండి 31వ తేదీ వరకు తిరుపతిలో రాష్ట్రస్థాయి జూనియర్ బ్యాడ్మింటన్ పోటీలు జరిగాయని తెలిపారు. ఈ టోర్నమెంట్‌లో అండర్ – 19 కేటగిరిలో బాలికల సింగిల్స్‌లోనూ, డబుల్స్‌లోనూ విజేతగా నిలిచిందన్నారు. ఈ నెల 3 నుండి 6వ తేదీ నుండి కడపలో జరిగిన రాష్ట్రస్థాయి సీనియర్ బ్యాడ్మింటన్ టోర్నమెంట్‌లోనూ ఉమెన్స్ సింగిల్స్‌లో రన్నరప్‌గానూ, డబుల్స్‌లో విజేతగా నిలిచిందని తెలిపారు.

పురుషుల కోసం ప్రత్యేకంగా ప్లాటినం ఆభరణాలు

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : పురుషుల కోసం ప్రత్యేకంగా మెన్ ఆఫ్ ప్లాటినమ్ ఆభరణాలను మార్కెట్లోకి తీసుకువచ్చినటులఁ ప్లాటినమ్ గిల్డ్ ఇంటర్నేషనల్ సంస్థ ప్రతినిధి ఈశ్వర్ కుమార్ తెలిపారు. నగంలోని సంస్థ కార్యాలయంలో బుధవారం నూతన కలెక్షన్స్‌ను ఆవిష్కరించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ పురుషుల కోసం ప్రత్యేకంగా రూపొందించిన ప్లాటినం ఆభరణాలను తీసుకు వచ్చినట్లు తెలిపారు. 95 శాతం స్వచ్ఛమైన ప్లాటినం నుండి తయారుచేయబడిన ఈ కలక్షన్స్‌లోని ప్రతి ఆభరణము అద్భుతమైన వ్యక్తుల బలం, స్వభాన్ని కలిగి ఉంటాయని తెలిపారు. ఇటీవల కాలంలో పురుషులు ఎక్కువ మంది ప్లాటినం ఆభరణాల పట్ల మక్కువ చూపుతున్నారని వారి ఆసక్తి కోరిక మేరకు వివిధ రకాలైన డిజైన్లలో తీసుకువచ్చినట్లు తెలిపారు.

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం : మేరీ మాటీ మేరా దేశ్ కార్యక్రమంలో పాల్గొని దేశం కోసం పాణ త్యాగం చేసిన అమర వీరులను స్మరించుకోవడంతో పాటు స్వాతంత్ర్యం సమర యోధులు వీరజవాన్లను సన్మానించుకోవాల్సిన అవసరం ప్రతి పౌరునిపై ఉందని జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు అన్నారు. అజాదీ కా అమృత్ మహోత్సవంలో భాగంగా గుంటుపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలలో బుధవారం నిర్వహించిన మేరీ మాటీ మేరా దేశ్ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ఎస్ డిల్లీరావు ముఖ్య అతిథిగా హాజరై దేశం కోసం ప్రాణ త్యాగం చేసిన మాజీ సైనికుడు వెనుకొండ కోటయ్య చిత్ర పటానికి పూలమాలలు వేసి నివారులర్పించారు. డ్వామా ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన నా భూమి నాదేశం శిలాఫలకాన్ని ఆవిష్కరించి విద్యార్థులతో కలిసి సెల్ఫీ తీసుకున్నారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ దేశానికి స్వాతంత్ర్యం ఏర్పడి 75 ఏళ్ల పూర్తి అయిన సందర్భంగా ఏడాది పాటు నిర్వహిస్తున్న అజాదీ కా అమృత్ మహోత్సవ్ ముగింపు కార్యక్రమాలకు మేరీ మాటీ మేరా దేశ్‌గా నామకరణం చేసినట్లు తెలిపారు. 14వ తేదీ వరకు ప్రతి గ్రామంలో జాతీయ జెండాను ఎగరవేయాలని, మట్టిని లేదా మట్టి

ప్రతిజ్ఞ చేస్తున్న కలెక్టర్, ఇతర శాఖల అధికారులు

దీపాలను పట్టుకుని సెల్ఫీలు దిగి https://merimaatimer-adesh.gov.in వెబ్ సైట్‌లో అప్‌లోడ్ చేయాలని అన్నారు. ఈ నెల 24న జిల్లాలో అమృత్ కలశ యాత్ర నిర్వహించి 16 మండలాలు, విజయవాడ నగరంతో పాటు 17 కలశలతో మట్టిని సెకరించి న్యూ ఢిల్లీలో నిర్వహించనున్న కద్వాతి పాత్ ముగింపు కార్యక్రమం రోజు అందజేయడం జరుగుతుందన్నారు. అనంతరం ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో డ్వామా పిడి జె. సునీత, డిఇవో సివి రేణుక, డియంహెచ్‌వో యం సుహాసిని, డిఆర్‌డిఏ పిడి కె. శ్రీనివాసరావు పాల్గొన్నారు.

13న గోల్డెన్ అవర్ గ్లోబల్ ప్రోగ్రాం ఆవిష్కరణ

ప్రజాశక్తి - హెల్త్ యూనివర్సిటీ : 'పక్షవాతానికి గురైన వారికి చికిత్స అందించడంలోనూ, ప్రమాదాల్లో గాయపడినవారిని కాపాడటం లో తొలి గంట అత్యంత ముఖ్యమైనదని వైద్య ఆరోగ్య శాఖప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎం.టి.కృష్ణబాబు అన్నారు. గోల్డెన్ అవర్‌గా పేర్కొనదగిన మొదటి గంట కాల వ్యవధిలో సరైన చికిత్స అందిస్తే కచ్చితంగా మెరుగైన ఫలితాలను సాధించొచ్చు. తొలి గంట వ్యవధిని సద్వినియోగం చేసుకునేలా సకల సదుపాయాలతో, అత్యంత అనుభవజ్ఞులైన వైద్య నిపుణులతో రూపుదిద్దుకున్న వరుణ్ కార్డియాక్ అండ్ న్యూరో సైన్సెస్ వారి గోల్డెన్ అవర్ న్యూరో క్రిటికల్ కేర్ చికిత్సల్లో విప్లవాత్మకం" అని పేర్కొన్నారు. వరుణ్ కార్డియాక్ అండ్ న్యూరో సైన్సెస్ చేపట్టిన 'గోల్డెన్ అవర్' ప్రోగ్రాం బ్రోచర్లను బుధవారం ఆయన కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో వరుణ్ కార్డియాక్ అండ్ న్యూరో సైన్సెస్ చైర్మన్, ప్రముఖ కార్డియో థొరాసిక్ సర్జన్ డాక్టర్ గుంటూరు వరుణ్, ప్రఖ్యాత న్యూరో సర్జన్ డాక్టర్ పువ్వాడ రామకష్ణ, స్టేట్ ఐకాన్స్ ఫోరం అధ్యక్షుడు చైతన్య జంగా, డాక్టర్ విశ్వనాథ్, పాల్గొన్నారు. 13న జరిగే కార్యక్రమంలో శ్రీలంక ఆహార భద్రత, వాణిజ్య శాఖ మంత్రి సతాశివన్ వియలందేరన్, రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎం.టి.కష్ణబాబు తదితర ప్రముఖులు 'గోల్డెన్ అవర్'ను ఆవిష్కరిస్తారని ప్రకటించారు.

హీరో కార్తికేయ సందడి

మాట్లాడుతున్న కార్తికేయ

ప్రజాశక్తి - ఎడ్యుకేషన్ : బెజవాడకు చెందిన హీరో కార్తికేయ నగరంలో సందడి చేశారు. బెదురులంక 2012 చిత్ర ప్రమోషన్ లో భాగంగా చిత్ర యూనిట్ విజయవాడకు విచ్చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బెజవాడకు చెందిన హీరో కార్తికేయ మాట్లాడుతూ బెదురులంక 2012 చిత్రం చాలా కొత్త తరహాలో ఉంటుందని చెప్పారు. ఒక పల్లెటూరి వాతావరణంలో ఈ చిత్రం నిర్మించామన్నారు. 2012లో యుగాంతం అయిపోతుంది అందరూ అనుకున్నారని అన్నారు. ఈ నేపథ్యంలోనే ఒక మారుమూల పల్లెటూరులో జరిగిన సందర్భాన్ని చిత్ర రూపంలో తీశామన్నారు. విజయాలు అపజయాలు సర్వసాధారణమని తానెప్పుడూ విజయం కోసమే కష్టపడతానని తెలిపారు. తాను విజయవాడలోనే పుట్టి పెరిగానని, అమ్మవారి ఆశీస్సులు తనకు ఎల్లప్పుడూ ఉంటాయని ఆకాంక్షించారు. హీరోగా విలన్‌గా చాలా చిత్రాల్లో నటించానని, ఏ క్యారెక్టర్ వచ్చినా వదులుకోనని తప్పకుండా చేస్తానని వివరించారు. ఒకవేళ తనకు మల్టీ స్టార్ మూవీస్‌లో అవకాశం వస్తే ఖచ్చితంగా చేస్తానని చెప్పారు. ఆగస్టు 25న తమ చిత్రం విడుదల అవుతుందని ప్రేక్షకులు అందరూ ఆదరించాలని కోరుకుంటున్నానని వెల్లడించారు. నేహా శెట్టి పాత్ర ఈ చిత్రంలో చాలా హైలైట్‌గా నిలుస్తుందని, మణిశర్మ సంగీతం అంటే తనకు చాలా ఇష్టమని, తన చిత్రానికి సంగీతం అందించడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. దర్శకుడు క్లాప్స్ తీసిన ఈ చిత్రంలోని సన్నివేశాలు ప్రేక్షకులను మరిపింపచేస్తాయని అన్నారు. హీరోయిన్ నేహాశెట్టి మాట్లాడుతూ హీరో కార్తికేయతో నటించడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. ఈ చిత్రం తప్పక విజయం సాధిస్తుంది అని ఆకాంక్షించారు. బెదురులంక చిత్రంలో కొత్త తరహాలో అచ్చమైన పల్లెటూరి అమ్మాయిల కనిపిస్తానని డిజె టిల్లులో క్యారెక్టర్, బెదురులంక చిత్రంలో క్యారెక్టర్ చాలా డిఫరెంట్ గా ఉంటాయని చెప్పారు. ప్రతి సన్నివేశం ప్రేక్షకులకు మనసును హత్తుకునేలా ఉంటుందని చెప్పారు. డీజే టిల్లు సినిమా తర్వాత ప్రేక్షకులు అందరూ తనన్ను రాధిక అనే పిలుస్తున్నారని, తనన్ను రాధిక అని పిలిచిన, నేహా అని పిలిచిన సంతోషంగా స్వీకరిస్తానని సంతోషం వ్యక్తపరిచారు. కొత్త కొత్త పాత్రల కోసం నేను వేచి చూస్తున్నానని వెల్లడించారు. కార్యక్రమంలో చిత్ర యూనిట్ పాల్గొన్నారు.

అభివృద్ధి పనులకు శంకుస్థాపన

ప్రజాశక్తి-విజయవాడ : సెంట్రల్ నియోజకవర్గంలో పలు అభివృద్ధి పనులు జరుగుతున్నట్లు ఎమ్మెల్యే విష్ణు అన్నారు. నియోజకవర్గంలోని 23, 25 వ డివిజన్లలో రూ. 45.88 లక్షల నిధులతో చేపట్టిన అభివద్ధి పనులకు నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మి, డిప్యూటీ మేయర్లు అవుతు శ్రీశైలజారెడ్డి, బెల్లం దుర్గా, వైసీపీ కార్పొరేటర్ బంకా శకుంతలతో కలిసి బుధవారం ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విష్ణు మాట్లాడుతూ 23వ డివిజన్ సూర్యనారాయణ వీధి, వేమూరి వారి వీధి., 25వ డివిజన్ కుప్పా వారి వీధి, రామమందిరం రోడ్డులకు భూమిపూజ నిర్వహించుకోవడం జరిగిందన్నారు. నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మి మాట్లాడుతూ.. ప్రజలకు కనీస మౌలిక సదుపాయాల కల్పనకు రాష్ట్ర ప్రభుత్వం, వీఎంసీ అనేక చర్యలు చేపడుతున్నాయన్నారు. కార్యక్రమంలో 36వ డివిజన్ వైఎస్సార్ సీపీ కార్పొరేటర్ బాలి గోవింద్, 23వ డివిజన్ వైఎస్సార్ సీపీ డివిజన్ ఇంఛార్జి ఆత్మకూరు సుబ్బారావుతదితరులు పాల్గొన్నారు.

కెఎఫ్‌సి నుండి చికెన్ డబుల్ డౌన్ బర్గర్

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : కెఎఫ్‌సి నుండి ఆల్ చికెన్ డబుల్ డౌన్ బర్గర్ సరికొత్త రుచులను అందిస్తున్నట్లు కెఎఫ్‌సి ఇన్‌ఛార్జి కె.ప్రసాద్ తెలిపారు. బెంజిసర్కిల్ వద్ద గల కెఎఫ్‌సిలో సరికొత్త రుచులను బుధవారం అందించేందుకు ప్రత్యేక కార్యక్రమం ఏర్పాటుచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కెఎఫ్‌సి రుచులను ఎక్కువ మంది ఇష్టపడుతున్నారని అన్నారు. చికెన్ ప్రేమికుల కోసం సరికొత్తగా డబుల్ డౌన్ బర్గర్‌ను అందిస్తున్నామని తెలిపారు. ఇది రుచికరమైన సాస్‌లు, మద్యలో క్రంచీ వెజ్జీలతో కలిసి ఉన్న రెండు జ్యూసీ చికెన్ ఫిల్లెట్లు ఉంటాయని తెలిపారు. రు. 239లతో డబుల్ డౌన్ బర్గర్ ఇస్తున్నామని ఇతర బర్గర్లతో పోల్చితే విభిన్నగంగా చక్కటి రుచికరంగా ఉంటుందని తెలిపారు.

చెక్కును అందజేస్తున్న కలెక్టర్

వైఎస్ఆర్ షాదీతోఫా జమ

ప్రజాశక్తి-విజయవాడ : బాల్య వివాహాలను నివారించి ఆడపిల్లలను చదువులలో ప్రోత్స హించేందుకు పేద వర్గాలకు చెందిన ఆడపిల్లల తల్లిదండ్రులు ఆదుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం వైయస్సార్ కళ్యాణమస్తు, వైయస్సార్ షాదీ తోఫా పథకాలను అమలు చేస్తుందని జిల్లా కలెక్టర్ ఎస్. ఎస్ డిల్లీరావు అన్నారు. వైయస్సార్ కళ్యాణమస్తు, వైయస్సార్ షాదీ తోఫా పథకం కింద ఏప్రిల్– జూన్ త్రై మాసికంలో వివాహం చేసుకున్న అర్హులైన లబ్ధిదారులకు ఆర్థిక సహాయాన్ని రాష్ట్ర ముఖ్య మంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తాడేపల్లిలోని ఆయన క్యాంప్ కార్యాలయం నుండి బుధవారం బటన్ నొక్కి లబ్ధి దారుల ఖాతాలలో జమ చేశారు. కార్యక్రమాన్ని కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా కలెక్టర్ ఎస్ డిల్లీరావు, స్థానిక ప్రజాప్రతినిధులు, లబ్ధిదారులతో కలిసి వీక్షించిన అనంతరం జిల్లాకు చెందిన 611 మంది వధువరులకు 4 కోట్ల 95 లక్షల 95 వేల రూపాయల ఆర్థిక సహాయపు చెక్‌ను అందజేశారు.

అప్‌కాస్ట్ ఆధ్వర్యంలో సదస్సు

ప్రజాశక్తి - వన్‌టౌన్

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాస్త్ర మరియు సాంకేతిక మండలి (అప్‌కాస్ట్) ఆధ్వర్యంలో బుధవారం భవానీపురం సైన్సు సెంటర్‌లో అవగాహన సదస్సు జరిగింది. రాష్ట్రంలో గల 26 జిల్లాల్లో ఎన్‌సిఎస్‌సి జిల్లా సమన్వయకర్తల ద్వారా చేపట్టే కార్యక్రమంలో భాగంగా రేపటి పౌరులైనటు వంటి నేటి బాలల ద్వారా ప్రజలలో అవగాహన కల్పించే నిమిత్తం అప్‌కాస్ట్ రీజనల్ సైన్స్ సెంటర్‌లో "హిరోషిమా మరియు నాగసాకి" పట్టణంలో జరిగిన విధ్వంశంకు సంబంధించిన అవగాహన కార్యక్రమాన్ని చేపట్టడం జరిగింది. రెండవ ప్రపంచ యుద్ధం (1945 ఆగస్టు 6, 9 తేదీలలో జపాన్‌లో గల నగరలైన "హిరోషిమా" మరియు "నాగసాకి" లపై అగ్రరాజ్యం రెండు అణు బాంబులు లిటిల్ బాయ్స్, ఫ్యాట్ మ్యాన్ లతో దాడిచేసి నాశనం చేసిందని తెలిపారు.

పలు అభివృద్ధి పనులకు మేయర్ శంకుస్థాపన

ప్రజాశక్తి-విజయవాడ : తూర్పు నియోజకవర్గ పరిధిలోని 15వ డివిజన్‌లో రూ. 40 లక్షల నిధులతో నిర్మించనున్న ఠాగూర్ రోడ్డు, శివగంగా భవాని రోడ్డు నిర్మాణానికి బుధవారం నియోజకవర్గ పార్టీ ఇన్‌చార్జి దేవినేని అవినాష్, డిప్యూటీ మేయర్ బెల్లందుర్గతో కలిసి నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మేయర్, అవినాష్ మాట్లాడుతూ వైసీపీ అధికారంలోకి వచ్చిన నాలుగేళ్ళ కాలంలోనే డిప్యూటీ మేయర్ బెల్లం దుర్గ సారధ్యంలో ఈ 15వ డివిజన్ లో దాదాపు రూ. 20 కోట్ల రూపాయలు వెచ్చించి అభివద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని, అన్నారు. మున్సిపల్ ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు వాటర్ ట్యాంక్ నిర్మాణం, రిటైనింగ్ వాల్ లాక్ సిస్టం, రోడ్లు, శ్మశానవాటిక అభివద్ధి చేయడం జరిగిందని, అంతేకాకుండా సెప్టిక్ ట్యాంక్ దుర్వాసన రాకుండా 14 కోట్లతో నూతన ట్యాంక్ కు మంత్రి చేతుల మీదుగా శంకుస్థాపన చేయించడం జరిగిందన్నారు.

ప్రజాశక్తి
ప్రతి అక్షరం... ప్రజల పక్షం
పుట్టినరోజు, వివాహ వేడుక, పదవీ విరమణ, జయంతి, వర్ధంతి, శ్రద్ధాంజలి మరియు లీగల్ మొదలగు అన్నిరకాల ప్రకటనలకై...
మీ బంధు మిత్రులకు తక్కువ సమయంలో సమాచారం తెలపాలంటే తక్కువ ఖర్చుతో ప్రకటనలకై మీ సమీపంలోని ప్రజాశక్తి కార్యాలయంలో గానీ లేదా క్రింది నెంబర్‌కు గానీ సంప్రదించగలరు.
సెల్ నెం: 94900 99530, 94900 99218
విజ్ఞప్తి
స్థానిక వార్తలతో పాటు, జాతీయ, అంతర్జాతీయ వార్తలు, విశ్లేషణల సమాహారం... ప్రజాశక్తి. చందా దారులుగా చేరండి.
94900 99218, 9490099530 నెంబర్లను సంప్రదించండి.